

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 22--2-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

## 'నెల్లిమర్ల'పై అత్యాశతో...
# మా 'లోకం' మాధవి..!



**-అందరూ జేజేలు కొడుతే.. ఓట్లు రాలుతాయా..?**
**-జనసేన మాటేమో కానీ.. టీడీపీ క్యాడర్ విశ్వసిస్తుందా?**
**-భోగం ఉన్నా.. భాగ్యం ఉంటుందా...?**

**గొర్లె సూరి బాబు**
**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్):**

నెల్లిమర్ల నియోజకవర్గంలో రాజకీయ పార్టీల బలంపై చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలో జనసేన పార్టీ నామమా త్రంగా ఉన్నా టిక్కెట్ కోసం లోకం మాధవి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. టీడీపీ- జనసేన పార్టీ పొత్తులో భాగంగా టిక్కెట్ కొట్టేద్దామన్న అత్యాశ తప్ప... నియోజకవర్గంలో జనసేన బలమేంత అనేది తెలియని 'లోకం'గా మారినట్టు పలువురు చర్చించుకుంటున్నారు. నెల్లిమర్ల నియోజక వర్గం పరిధిలో భోగాపురం, డెంకాడ పూసపాటి రేగ, నెల్లిమర్ల మండలాలున్నాయి. లోకం మాధవికి భోగాపురం మండల కేంద్రంలో కొంత వరకు ఓట్లు పడే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. భోగాపురం మండలం, నెల్లిమర్ల, పూసపాటి రేగ, డెంకాడ మండలాల్లో నేరుగా జనసేనకు ఓట్లు పడే అవకాశాలు చాలా తక్కువనే వాదన వినిపిస్తోంది. టీడీపీ ఓటు బ్యాంకుతో గట్టెక్కేయవచ్చనే యోచనలో వున్నా... 'లోకం'ను ఏ మేరకు విశ్వసిస్తారనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. విశ్వసించకపోవడం వెనుక.. లోకం మాధవి మండల స్థాయి నాయకులను కలుపుకుని వెళ్లక పోవడం, సమన్వయం చేయకపోవడం వల్లే జనసేన పార్టీ ప్రజల్లో వెనుకబడి... ప్రస్తుతం ఈ దుస్థితి కి చేరుకుందన్నది జనసైనికులు మదిలో వున్న మాట. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు కాకుండా కిరాయికి జనాలు తెప్పించి మమ అనిపిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి .కిరాయికి తెచ్చిన జనం జేజేలు కొడుతున్న ఓట్లు రాలుతాయా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆరు నెలల నుంచి నియోజకవర్గంలో యాక్టివ్‌గా తిరుతున్న లోకం మాధవి గ్రౌండ్ లెవల్ లో బలోపేతం చేయలేక పోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక బలం ఉన్న లోకం మాధవికి సామాజిక బలం లేకపోవడంతో ఎమ్మెల్యే టిక్కెట్ కష్టంగా మారుతోంది. నియోజకవర్గంలోని బీసీలను కలుపుకుని వెళ్లి ఉంటే కొంత వరకు ఆమెకు మంచి జరిగే అవకాశాలు ఉండేవని జనసైని కులు అంటున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో నామా మాత్రంగా ఉన్న జనసేన పార్టీకి పొత్తులో భాగంగా టిక్కెట్ ఇచ్చి చేతులారా వైసీపీకి అప్పగించడం తెలుగుదేశం పార్టీకి ఇష్టం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. సామాజిక బలం లేని లోకం మాధవికి జనసేన టిక్కెట్ ఇవ్వవద్దని నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు అధిష్టానంకు చెప్పినట్లు సమాచారం. సామాజిక బలం ఉన్న తెలుగు దేశం పార్టీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజుకు మిగతా 2లో

## వైభవోపేతంగా
# రాజశ్యామల యాగం

**పూర్ణాహుతి లో పాల్గొన్న సీఎం జగన్**
**విశేష పూజలు జరిపించిన స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి**
**శారదా పీఠం లో సాంప్రదాయ బద్దంగా పూజలు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 21 మేజర్‌న్యూస్:**విశాఖ శారదా పీఠం లో శ్రీ రాజశ్యామల యాగం వైభవో పేతంగా జరిగింది . బుధవారం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తో శారదా పీఠాధిపతి స్వరూపానం దేంద్ర సరస్వతి మహా స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయం జ్యోతి మండపం లో రాజ శ్యామల అమ్మవారి యాగం లో పాల్గొన్న సీఎం జగన్ తో శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర సరస్వతి స్వామి పూర్ణాహుతి జరిపించారు.విశాఖ శ్రీ శారదా పీఠం వార్షికోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి బుధవారం నాడు పాల్గొన్నారు. తాడేపల్లి నుండి విశాఖపట్టణం చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విమానాశ్రయం నుంచి నేరుగా శారదా పీఠం చేరుకున్నారు.మన్యుసుక్త హెూమం పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొని సంకల్పం చెప్పుకొన్నారు. తొలుత మహాస్వామిని దర్శించుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆనంతరం రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో రాజ్యశ్యామల యాగం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. రాజ శ్యామల అమ్మవారి దీక్ష పీఠం వద్ద పూజలో పాల్గొన్న సీఎం జగన్ సాంప్రదాయ దుస్తుల్లో అక్కడి దేవతామూర్తులను దర్శించుకొని, యాగంలో పాల్గొన్నారు. పీఠం ప్రాంగణంలోని దేవతా మూర్తుల ఆలయాలను సందర్శించారు.పీఠాధిపతి శ్రీ స్వరూ పానందేంద్ర స్వామి సారథ్యంలో వేదపండితులు, ప్రధాన అర్చకులు సమక్షంలో పూజా క్రతువులు నిర్వహించారు. సుమారు గంటన్నర పాటు జరిగిన యాగం,ఈ పూజలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య మంత్రి మిగతా 2లో



## వాలంటీర్లు ఎన్నికల్లో బూత్
# ఏజెంట్లుగా కూర్చోవాల్సి వస్తుంది

**మంత్రి ధర్మాన**
**శ్రీకాకుళం జిల్లాలో వాలంటీర్లకు అవార్డుల ప్రదానం**
**కార్యక్రమానికి హాజరైన మంత్రి ధర్మాన**
**80 ఏళ్లు దాటిన వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఇస్తున్నారని వెల్లడి**
**వాలంటీర్లు బూత్ ఏజెంట్లుగా కూర్చునేందుకు అడ్డంకులు**
**ఉండబోవని స్పష్టీకరణ**



శ్రీకాకుళం,ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: ఏపీలో వాలంటీర్లను ఎన్ని కల విధులకు దూరంగా ఉంచాలని ఈసీ స్పష్టం చేసిన సంగతి తెలి సిందే. అయితే, వాలంటీర్ల విష యంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీ తరపున వాలంటీర్లే బూత్ ఏజెంట్లుగా కూర్చోవాల్సిన పరిస్థితి మిగతా 2లో

## రాష్ట్ర గవర్నర్‌కి విమానాశ్రయంలో సాదర స్వాగతం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 21 మేజర్‌న్యూస్:** జిల్లా పర్యటనలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు విమానాశ్రయంలో జిల్లా అధికారులు సాదర స్వాగతం పలికారు. గురువారం భారత ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కర్ తో కలిసి మిలాన్ – 2024 వేడుకలకు హాజరు కానున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం 05.15 గం.లకు విశాఖ విమానాశ్రయానికి రాష్ట్ర గవర్నర్ చేరుకున్నారు. ఆయనకు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జాయింట్ పోలీస్ కమిషనర్ డా. కె.ఫక్కీరప్ప, జడ్పీ సీఈఓ ఎం. పోలినాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న
# వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**జనావాసంలో డంపింగ్ యార్డుల ద్వారా అనేక మంది బలవుతున్నారు**
**-ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత -అనకాపల్లి డంపింగ్ యార్డు సందర్శనలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు**

**అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జనావాసాల మధ్య డంపింగ్ యార్డుల ఏర్పాటు ద్వారా అనేక మంది అనారోగ్య సమస్యలతో బలవుతున్నా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం పతనానికి రోజులు దగ్గర పడ్డాయని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు స్పష్టం చేశారు. అనకాపల్లి ప్రజలను తీవ్ర అనారోగ్య సమస్యలకు, అసౌకర్యానికి గురి చేస్తోన్న అనకాపల్లి డంపింగ్ యార్డును ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పక్కనే ప్రభుత్వ పాఠశాల, చుట్టుపక్కల వేలాది నివాసాలు, ఆసుపత్రులు ఉన్న చోట డంపింగ్ యార్డును చూసి ఆవేదన కలిగిందని అన్నారు. ఈ చెత్త నుంచి వెలువడే దుర్వాసన నిత్యం పిల్చుతున్న మిగతా 2లో



## లంకవానిపాలెంలో
# అగ్ని ప్రమాదం

**- 9.77 ఎకరాలలో వృక్షాలు దగ్ధం**
**- ఘటన స్థలాన్ని పరిశీలించిన జెడ్పీటీసీ అనురాధ**



**దేవరాపల్లి / కె.కోటపాడు, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :**మండలంలోని లంకవా నిపాలెం గ్రామంలో గిరి టేకు మామిడి, జీడి మామిడి, అక్కేసియా తోటలలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కాగా వందలాది వృక్షాలు దగ్ధమయ్యాయి. విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక మిగతా 2లో

# సేవాతత్పరతకు తార్కాణం వలంటీర్లు



**రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు**
**అంపోలు సిస్టం కాలేజ్ గ్రౌండ్ లో "వలంటీర్లకు వందనం"**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్: సేవాతత్పరతకు తార్కాణం వలంటీర్లు అని, వారి సేవల కారణంగా ఈ ప్రభుత్వం గౌరవం మరింత పెరిగిందని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. అంపోలు సిస్టమ్ కాలేజీ గ్రౌండ్ లో గ్రామ, వార్డు వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పేరిట నగదు పురస్కారాలు అందజేస్తూ వలంటీర్లకు వందన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బహిరంగసభలో మాట్లాడుతూ మంత్రి ధర్మాన ఏమన్నారంటేలి

ఇష్టపడి చేసే ఏ వృత్తి అయినా, గుర్తింపు దక్కిన రోజే ఆ పని చేసిన వారికి సంతృప్తి ఇస్తుంది. అందుకే వలంటీర్స్ సేవలకు పురస్కారాల అందజేస్తున్నాం. వారి సేవలను గుర్తించి గౌరవిస్తున్నాం. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ తమకు అప్పగించిన పనులు నిరంతరాయంగా చేస్తూ.. ప్రతిఫలం ఆశించకుండా సేవ చేస్తున్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు అన్నవి పాలకుడి ఆలోచనకు అనుగుణంగా కొన్ని కొత్త వ్యవస్థలకు రూపకల్పన చేస్తారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు అన్నవి ఉంటాయిజగన్ వయస్సులో చిన్న కావచ్చు కానీ పరిపాలన సంబంధ నిర్ణయాల్లో చాలా దూరాలోచనలు కలిగి ఉన్నారు. అందుకు ఆయన్ను అభినందిస్తున్నాను. గత ముఖ్యమంత్రి పాలన లో తప్పుడు పద్ధతులు అమలు చేసి, తాత్కాలిక ప్రయోనాజం కోసం పాకులాడే వారు. రాజ్యాంగ విరుద్ధంగా ఆ రోజు పాలన ఉండేది. సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం అందించినవి ప్రజలకు అందాలి అంటే తలవంచుకు ఉండాలి. ఆ రోజు పథకాల వర్తింపు విషయమై కలెక్టర్ దగ్గరకు వెళ్లినా సరే ఊర్లో ఉండే జన్మ భూమి కమిటీ సభ్యులను కలవాలి అని చెప్పేవారు. చంద్రబాబు విషయమై ఆ రోజు ప్రజలందరూ విసిగిపోయారు. గొప్ప పాలకుడు అని ఓటు వేస్తే కొంప ముంచాడని విసిగి పోయారు. కానీ ఇవాళ ప్రజలంతా స్వేచ్ఛగా బతికే విధంగా, గౌరవం, ఆత్మ విశ్వాసంతో మెలిగే విధంగా పాలన అందిస్తున్నారు సీఎం జగన్. ఆ రోజు వలంటీరు వ్యవస్థను మేం దుర్వినియోగం చేస్తున్నామన్నారు. ప్రజల పర్సనల్ మిగతా 2లో

## జిల్లాలో పక్కా ప్రణాళికతో
# సార్వత్రిక ఎన్నికలు

**కలెక్టర్ విజయ సునీత స్పష్టం**



అరకులోయ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:జిల్లాలో పక్కా ప్రణాళికతో సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రెండో కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమె మొట్టమొదటిసారిగా అరకులోయను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తనను మర్యాదపూర్వకంగా కలిసిన విలేకరులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. భౌగోళికంగా విస్తారంగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రణాళిక బద్ధంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. జిల్లాలో లోక్ సభ, శాసనసభ ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని, సాధారణ ఎన్నికల కోసం ఏర్పాట్లు అన్నీ దాదాపుగా పూర్తి చేశామని ఆమె తెలిపారు. మరో 15 రోజుల్లో మిగిలిన ఏర్పాట్ల కార్యకలాపాలను పూర్తిచేసి ఎన్నికలకు సిద్ధంగా ఉంటామన్నారు. పగడ్బందీ ఏర్పాట్ల మధ్య శాంతియుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. సమస్యాతక గ్రామాల్లో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాలు, అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బందికి, ఓటు హక్కును వినియోగించుకునేందుకు విచ్చేసే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి తప్పిదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకుగాను ముందుగా ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆమె చెప్పారు. సాధారణ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులను నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచిస్తున్నామన్నారు. ఇప్పటివరకు రెండు దఫాలుగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించామని, మరో మారు ఎన్నికల ప్రక్రియ, విధివిధానాలు, ఎన్నికల నియమ నిబంధనలు, ప్రవర్తనా నియామవళి, ఎన్నికలకు సంబంధించిన చట్టాలపై సిబ్బందికి శిక్షణ ఇస్తామని ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంతంగా

# పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి

**ప్రచారానికి మైనర్లను వినియోగించకూడదు**
**జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**



**విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 21,మేజర్‌న్యూస్:** జిల్లాలో పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ముందుగా ఇఆర్ఓ స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలను నిర్వహించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని తుది జాబితాను తయారు చేయాలన్నారు. కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, ఉన్న వాటిని రద్దు చేయడానికి అవకాశం లేదని, కేవలం ఒకే ప్రాంగణంలో ఉండి వేరొక భవనంలోకి మార్చడానికి మాత్రమే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ తన మిగతా 2లో

## మళ్లీ చైన్‌మెన్ల నియామకానికి
# ముమ్మర యత్నాలు..!

**-'గ్రేటర్'లో చక్రం తిప్పిన ముగ్గురు కీలక నేతలు-ముడుపులతో జేబులు నింపుకున్న**
**'షాడో'లు!- శరవేగంతో తెరపైకి చైన్‌మెన్ల నియామకం దస్త్రం!**

(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

'గ్రేటర్' టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ భవన నిర్మాణాల నియంత్రణకు చైన్ మెన్ల నియామకం మళ్లీ తెరపైకి వచ్చింది. పది మందిని టౌన్ ప్లానింగ్ విభాగంలో నియామకం చేసేందుకు జీవీఎంసీలో పలువురు వైకాపా నేతలు పావులు కదిపినట్టు తెలిసింది. నియామక ఉత్తర్వుల సిఫార్సు కోసం ఆయా నేతలు.. తమ లేఖలు కూడా అందజేసేశారు. ఒక్కో పోస్టుకు రూ.2 లక్షల చొప్పున వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో చైన్‌మెన్లుగా పనిచేసిన వారిని తిరిగి కొనసాగించేందుకు వీలుగా దస్త్రం సిద్ధం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీలో గతంలో రెండు వార్డులకు ఒక చన్‌మెన్ చొప్పున వుండేవారు. క్షేత్రస్థాయిలో మిగతా 2లో



## 'నెల్లిమర్ల'పై అత్యాశతో...
# మా 'లోకం' మాధవి..?

(మొదటి పేజీ తరువాయి)

టిక్కెట్ ఇస్తారా? పక్కనున్న విశాఖ నుంచి నేతను ఇక్కడికి డంప్ చేస్తారా? లేదా జనసేనకు కేటాయించేసి సామాజిక బలం లేని లోకం మాధవికి టిక్కెట్ ఇస్తారనేది తెలియాలంటే... మరి కొద్ది రోజులు ఆగాల్సిందే!

## వాలంటీర్లు ఎన్నికల్లో బూత్
# ఏజెంట్లుగా కూర్చోవాల్సి వస్తుంది

(మొదటి పేజీ తరువాయి)ల

ఉంటుందని తెలిపారు. 8 ఏళ్లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఇస్తున్నందున ఈ ఎన్నికల్లో వాలంటీర్లు కీలకపాత్ర వహించాల్సి ఉంటుందని అన్నారు. బూత్ ఏజెంట్లుగా కూర్చునేందుకు వాలంటీర్లకు ఎలాంటి అడ్డంకి ఉండదని ధర్మాన పేర్కొన్నారు.శ్రీకాకుళం జిల్లా గార మండలం అంపోలులో ఏర్పాటుచేసిన గ్రామ/వార్డు వాలంటీర్ల పురస్కారాల ప్రదానోత్సవంలో ధర్మాన ఈ వ్యాఖ్యలు చేశారు. "80 ఏళ్లు దాటిన వృద్ధులకు ఈసీ పోస్టల్ బ్యాలెట్ ఇస్తోంది. తమ పరిధిలోని వృద్ధులతో వాలంటీర్లు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసేలా చూడండి. వాలంటీర్లు చేస్తున్న సేవకు, ఈ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞత చూపకుండా ఎవరూ ఉండరు. ఈ ప్రభుత్వం పడిపోయిన రోజున ఈ రాష్ట్రంలో వేలాది మంది గుండె ఆగిపోయి చనిపోతారు" అని ధర్మాన పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు, సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను ఆర్పి వేశారు. అప్పటికే సుమారు 17 మంది రైతులకు సంబంధించిన 9.77 ఎకరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానిక జెడ్పీటీసీ అనురాధ ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని, పరిసరాలను పరిశీలించారు. సంబంధిత రైతులకు అండగా ఉంటామని తెలిపి అధికారులతో సమీక్షించారు. ప్రమాదవ శాత్తు మంటలు అంటుకోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.

ఘటనపై ఉపముఖ్యమంత్రి అరా

– లంకవానిపాలెంలో జరిగిన ఘటనపై సమాచారం అందుకున్న ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వెంటనే స్పందించి ఉన్నతస్థాయి అధికారులతో ఫోన్లో సంభాషించి ప్రమాద తీవ్రతను అదుపు చేయాలని సూచన చేశారు.

# పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ఖరారు, ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఫిర్యాదులపై తీసుకున్నచర్యలపై చర్చించారు. ఎన్నికల ప్రచారానికి మైనర్ బాలబాలికలను ఎట్టి పరిస్థితిలోనూ వినియోగించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలను ఖరారు చేసి, జాబితాను మార్చి 5వ తేదీలోగా పంపించాలని ఆదేశించారు. జిల్లా ఓటర్ల జాబితాలో పెద్దగా మార్పులు లేవని అన్నారు. ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ముమ్మరం చేస్తామన్నారు. దీనికోసం త్వరలో స్వీప్ ప్రణాళికను వెల్లడిస్తామని, స్కిట్‌లను, షార్ట్ ఫిల్ములను రూపొందిస్తామని చెప్పారు. ముఖ్యంగా యువ ఓటర్లపై దృష్టి పెట్టి చైతన్యవంతం చేస్తామన్నారు. సున్నిత ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, అక్కడి ప్రజల్లో ధైర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. లక్ష్మీపురం, మల్యాడ, ముంజేరు తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. వివి ప్యాట్‌ల పనితీరుపైనా ఓటర్లకు వివరించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, కుటుంబరావు, సోములు, ఇఆర్‌ఓలు, ఎన్నికల డిటిలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు

## మళ్లీ చైన్‌మెన్ల నియామకానికిముమ్మర యత్నాలు..!

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అధికారుల దృష్టికి తీసుకొనివచ్చేందుకు ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలో చోటుచేసుకున్న లోపాలు నేపథ్యంలో... ఈవ్యవస్థను రద్దు చేస్తున్నట్లు గత ఏడాది క్రితం కౌన్సిల్‌లో మేయరు ప్రకటించారు. చైన్‌మెన్ల వ్యవస్థ కారణంగా అక్రమ నిర్మాణాలు జోరు పెరిగిందని, అవినీతి అధికమైందనే ఆరోపణలు నేపథ్యంలో... కౌన్సిల్ సాక్షిగా మేయర్ ప్రకటించారు. చైన్‌మెన్ల నిర్వహించే బాధ్యతలను సచివాలయ ప్రణాళికా కార్యదర్శులు నిర్వహిస్తారని, ఇక చైన్‌మెన్ల వ్యవస్థ అవసరం లేదని తెలిపారు. అయితే ప్రణాళిక విభాగంలో భాగమైన చైన్‌మెన్ల వ్యవస్థను రద్దు చేయడం కుదరదని కొంతమంది ఉద్యోగులు చెప్పడంతో, శాశ్వత ఉద్యోగులుగా నేరుగా ప్రణాళిక విభాగంలో చేరిన వారిని చైన్‌మెన్లగా ఉంచి, ఇతర విభాగాల నుంచి వచ్చిన వారిని తొలగించాలని అప్పట్లో నిర్ణయించడం... వెనువెంటనే ఆయా ఉద్యోగుల పేరెంట్ విభాగానికి అప్పగించడం జరిగిపోయింది. చైన్‌మెన్లగా విధులు నిర్వహించిన మొత్తం 16 మందిని తొలగించి వివిధ విభాగాలకు పంపించారు. వీరంతా తిరిగి చైన్‌మెన్లగా ఎలాగైనా చేరాలని పది మంది జీవీఎంసీలో కీలక వైకాపా నేతను ఆశ్రయించారు. దస్త్రం సిద్ధం చేసి ఆమోద ముద్ర వేయిస్తామంటూ ఆ నేత ఒక్కొక్కరి నుంచి రూ.2లక్షల చొప్పున రూ. 20లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. పాలకవర్గంలో కీలకమైన నేతలు అంతా సిఫార్సు ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని భావించారు. చైన్‌మెన్ పోస్టులకు భారీగా డిమాండ్ ఉండడంతో వ్యూహాత్మకంగా ఆయా పోస్టులను రద్దు చేసి, మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని చెప్పడంతో ఓ చైన్‌మెన్ అందర్నీ సంప్రదించి డబ్బులు వసూలు చేసి, ఈ విషయం బయటకు పొక్కకుండా కీలకమైన మీడియా ప్రతినిధులకు తలో రూ.లక్ష అందించినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. కొన్ని నెలల క్రితం ఓ కీలక నేత సిఫార్స్ మేరకు మధురవాడ జోన్‌లో ముగ్గురిని తిరిగి నియమించారు. మరో ముగ్గురిని అటెండర్లుగా అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ వద్ద నియమించినట్లు సమాచారం. మరో 10మంది ఇతర విభాగాల్లో పనిచేస్తున్నారు. అటెండర్లుగా పని చేయడం కంటే చైన్‌మెన్లగా వెళితే బాగా డబ్బు సంపాదిచ్చుకోవచ్చన్న ఆలోచనతో ముడుపులిచ్చి విధుల్లోకి చేరాలని భావిస్తున్న ఆ పదిమంది చైన్‌మెన్లు తీవ్రంగానే ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే చైన్‌మెన్లగా విదులు నిర్వహించిన మరికొంతమందిపై ఆరోపణలున్నాయనే నెపంతో... వారిని ఈ నియామక దస్త్రంలో చేర్చకపోవడంతో వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఓసారి దస్త్రం గతంలో తయారు ఆమోదం కోసం పంపినప్పటికీ కమిషనర్ అంగీకరించకపోవడంతో ఆ దస్త్రం వెనక్కి వచ్చినట్లు సమాచారం. జీవీఎంసీలో చక్రం తిప్పుతున్న ఆ ముగ్గురు షాడో మేయర్లు... ఈసారి సిఫార్సు లేఖలతో కమిషనర్‌ను ఒప్పించి, ఆ పది మందికి పోస్టింగ్ ఇప్పించాలన్న సంకల్పంతో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు ప్రచారం సాగుతుంద్ని.

# వైభవోపేతంగా రాజ శ్యామల యాగం

(మొదటి పేజీ తరువాయి)

జగన్ తో పాటు రాజ్య సభ సభ్యులు, వైసీపీ ఉత్తరాంధ్రా రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి,ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, బి.వి. సత్యవతి, గొడ్డేటి మాధవి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లీ , అదీప్ రాజ్, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు,జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎస్. రవి పట్టన్ శెట్టి, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ డా.కె. ఫక్కీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, అడిషనల్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ లు పీఠంలో జరిగిన కార్యక్రమాల్లో





పాల్గొన్నారు.దేశంలోనే ఏకైక పీఠం శారదా పీఠం:స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిదేశంలోనే రాజశ్యామల యాగం సాంప్రదాయ బద్ధంగా జరిపించే ఏకైక పీఠం విశాఖ శ్రీశారదా పీఠమనిపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. మన రాష్ట్రంతో పాటు తెలంగాణ ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఇక్కడ రాజ్యశ్యామల యాగంలో పాల్గొన్న వారేనని గుర్తు చేశారు. విశాఖ శారదాపీఠంలో కొలువైన రాజశ్యామల మాత అత్యంత శక్తివంతమైన మాతగా అభివర్ణించారు. నిత్య ధూప దీప నైవేద్యాలతో, త్రికాలర్చన, నివేదనాలతో ఉపాసన దేవతగా అమ్మవారు ఇక్కడ కొలువై ఉన్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ శారదా పీఠం వార్షికోత్సవాల్లో పాల్గొనటం, రాజశ్యామల యాగం చేయటం ఆనవాయితీగా వస్తున్నదనీ చెప్పారు.



రాజ్యశ్యామల యాగం బుధవారం నాడు అద్భుతంగా జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఆశీస్సులు అందజేశారు

# వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ప్రజలు క్రమంగా తీవ్ర అనారోగ్య సమస్యలకు లోనవుతున్నారని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిసిందని చెప్పారు. డంపింగ్ యార్డును మరో చోటుకి తరలించి ప్రజల ప్రాణాలు పరిరక్షించే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పరిపాలనలో ప్రజలను భాగస్వామ్యం చేసి, పరిసర ప్రాంతాల పరిశుభ్రత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉన్నదని చెప్పారు. ప్రజలు తమ సమస్యల గురించి చెప్పుకుంటే తప్పుడు కేసులు నమోదు చేసి ప్రజలపైనే దాడులు చేసే సంస్కృతి వైసీపీ ప్రభుత్వంలో పెట్రేగి పోయిందని అన్నారు.

చెత్త ప్రభుత్వాన్ని మేమే సాగనంపుతాం: బాధిత ప్రజలు

చెత్త పేరుతో పన్నులు వసూలు చేస్తూ, చెత్త నుండి సంక్రమిస్తున్న ఆరోగ్య సమస్యల నుంచి కూడా మమ్మల్ని కాపాలేకపోతున్న చెత్త ప్రభుత్వాన్ని మేమే సాగనంపుతామని స్థానిక ప్రజలు నాగబాబుకి ముక్త కంఠంతో చెప్పారు. నాగబాబు డంపింగ్ యార్డుకు వచ్చిన సంగతి తెలిసి స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు అక్కడకు చేరుకుని ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. అనకాపల్లి డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరారు. వినతులు స్వీకరించిన అనంతరం ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా తమకేదో ప్రయోజనం కలుగుతుందని ప్రజలు ఆశతో ఎదురు చూస్తారని, ఈసారి రాన్నున్న జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో డంపింగ్ యార్డులకు సంబంధించి శాశ్వత పరిష్కారం లభించే ప్రణాళికలు చేపడతామని అన్నారు. మా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రధాన లక్ష్యంగా ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు, యలమంచిలి ఇంచార్జి సుందరపు విజయ్ కుమార్, స్థానిక నాయకులు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

# సేవాతత్పరతకు తార్కాణం వలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి)

డేటా ను మిస్ యూజ్ చేస్తున్నామని లేనిపోని మాటలు చెప్పారు. ప్రజలలో భయాందోళనలు పెంచారు. అదేవిధంగా వలంటీర్లు భర్తలు అనుమానించే విధంగా వివాహితలతో ప్రవర్తిస్తు న్నారని కూడా అభియోగాలు మోపారు.మరో పెద్ద మనిషి వలంటీర్లపై అర్థం లేని ఆరోపణలు చేశారు. హ్యూమన్ ట్రాఫికింగ్ కు సంబంధించి వారిపై లేని,పోని ఆరోపణలు చేశారు. అదే పెద్ద మనిషి మహిళలను వివిధ ప్రాంతాలకు ఎక్స్పోర్ట్ చేస్తున్నారు అని అర్థం లేని మాటలు చెప్పారు. వారంతా ఏసీ గదులలో పులులు. నిన్నటికి నిన్న శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పలాస ఆస్పత్రి ముందు నిల్చొని ఏమి అభివృద్ధి జరగలేదు అని అన్నారు. ఆయనకు ఎవరో ఏదో రాసి ఇస్తే అది చదవడం తప్ప ఏమీ తెలియదు. వీరందరికీ విరుద్ధంగా లక్ష్యంతో పని చేసే వ్యక్తి జగన్. సమాజంలో వలంటీర్ల పేరిట కొత్త వ్యవస్థ తీసుకు వచ్చి, ఉన్నత స్థితికి తీసుకు వెళ్లారు. తాను అనుకున్నదే సీఎం జగన్ చేస్తున్నారు. ఈ రోజు గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల కన్నా ఎక్కువగా వలంటీర్స్ తో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఇంట్లో సొంత బిడ్డలు కన్నా ఎక్కువగా వారు సేవలు అందిస్తున్నారు. ఇది కదా ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిన గొప్ప సంస్కరణ. ప్రభుత్వం పంపించిన ప్రతినిధిగా,ప్రజా సేవకుడిగా, మీరు ఎప్పటికీ ఎన్నటికీ మోసం చేయరు అన్న గొప్ప నమ్మకం వలంటీర్ల మీద ఉంది. ఎన్నో ఏళ్లుగా పాలన వ్యవస్థల్లో ఉన్న రుగ్మతలకు పరిష్కారం వలంటీర్ వ్యవస్థ. సామాన్య ప్రజల నిజ జీవితంలో ఎన్నో మార్పులు చేసిన హీరో జగన్ ఒక్కరే.గత ప్రభుత్వం హయాంలో విద్య లో 22 వ స్థానంలో ఉండేవాళ్ళం. సంపద కలిగిన రాష్ట్రం అయి ఉండి కూడా విద్యలో వెనుకబడి ఉండేవాళ్ళం. అలాంటి రాష్ట్రం ఈ రోజు ఫలితాల సాధనలో 97 శాతానికి చేరుకుంది. ఇది సీఎం జగన్ చేసిన కృషి. ఇది కదా నిజమైన పరిపాలన. విద్య కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, స్కూల్స్ లో ఎన్నో మార్పులు చేశాం. విద్యార్థులకు నాణ్యమైన రీతిలో పౌష్టికాహారం అందిస్తున్నాం. ధనవంతుల పిల్లలులానే ప్రభుత్వ బడులకు వచ్చే పిల్లలకు ఏ ఇబ్బందీ రాకుండా ఉండేందుకు మంచి యూనిఫాం,బుక్స్,బెల్ట్,బ్యాగ్ ఇలా అన్నీ ఇచ్చాం. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ ఇచ్చాం. ప్రపంచంతో పోటీ పడాలి అని ఇంటర్నేషనల్ బాకలారియాట్ (ఐబీ) సిలబస్ ను,సీబీఎస్ఈ సిలబస్ ను తీసుకు వచ్చాం. ఇవన్నీ ఈ ఐదేళ్లలోనే తీసుకు వచ్చాం. పాలకుడికి లక్ష్యం ఉన్ననాడే ఇవి సాధ్యం. జగన్ విద్యా వ్యవస్థను పాడు చేశాడు అని టీడీపీ యువ నాయకుడు లోకేశ్ అంటున్నారు. నాటి సీఎం చంద్రబాబు హయాంలో 14 వ స్థానంలోఉంటే,ఈ రోజు సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సంస్కరణల కారణంగా నాలుగో స్థానంలోకి వచ్చింది.కొందరి సభలకు వస్తున్న జనం మోహాలు చూస్తుంటే.. మాకేంటి ఈ బాధ ? అనేలా ఉన్నారు. అదే అనంతపురం జిల్లా,రాప్తాడు లో జరిగిన సిద్ధం సభ చూస్తే సీఎం జగన్ పాలన ఏ విధంగా ఉంది అన్నది అర్థం అవుతుంది. 5 ఏళ్లలో 5 సార్లు మాటలు మార్చారు. 2019 ఎన్నికల ముందు వైఎస్సార్సీపీ మానిఫెస్టో చూసి, జగన్ మానిఫెస్టో అమలుకు సాధ్యం కాదు అని చెప్పారు. అయినా జనం జగన్ కు ఓటు వేసి సీఎంను చేశారు. కానీ ఆ రోజు చంద్రబాబు మాత్రం జగన్ పాలనలో సంక్షేమ పథకాలు ఎక్కువ కాలం ఉండవు.. ఆర్నెల్లలో ముగించేస్తారు అని ఆరోజు అన్నారు. జగన్ పాలనకు రెండేళ్లు అయ్యాక రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని అన్నారు. ఏమీ జరగలేదు అని గ్రహించి,రాజమండ్రి లో పెట్టిన సభలో సీఎం జగన్ కన్నా ఎక్కువ ఇస్తా అని చెప్పారు. అమ్మ ఒడి పేరిట బడికి వెళ్లే వారికి ప్రోత్సాహకంగా ఒకరికి కాదు,తల్లికి వందనం పేరిట ఇంట్లో ఉన్న వాళ్ల అందరికీ రూ.15 వేలు చొప్పున ఇస్తాం అని అన్నారు. గృహిణులకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం అని చెబుతున్నారు. ఇంత కంటే ఎక్కువ ఇచ్చేస్తాం అని చెబుతున్నారు. విపక్ష నేత చంద్రబాబు చెప్పినట్టుగా చేస్తే ఏడాదికి రూ.1.24 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది." స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్నప్పటికీ అభివృద్ధి ఫలాలు అందని కుటుంబానికి తోడుగా ఉంటున్న ప్రభుత్వ విధానాలను తప్పుగా చిత్రీకరించిన వారికి మళ్ళీ ఓటు వేస్తే మీ పరిస్థితి ఏంటి ? ఒక్కసారి ఆలోచించండి. వైద్యం కోసం ఖర్చు చేయలేక, స్మశానంకి ఎప్పుడు వెళ్తామో అని వేచి చూసే వాళ్ళు. కానీ ఈ రోజు పేదవాడికి ధైర్యం వచ్చింది. తమకు ఈ ప్రభుత్వం తోడుగా ఉంది అని పక్కాగా అనిపిస్తోంది. ఇందుకు కారణం వైఎస్సార్సీపీ ప్రభుత్వం విధానం కాదా..? వలంటీర్ కన్నా మంచి సాక్ష్యం ఎవరు ఉన్నారు ? ఈ ప్రభుత్వం చేసిన ఇన్ని మంచి పనులు చెప్పేందుకు..ఎన్నో తార్కాణాలు ఉన్నాయి.మన ప్రభుత్వ అజెండా ప్రకారం ప్రజలకు సేవ చేసేందుకు మనం ఏర్పాటు చేసిన వలంటీరు వ్యవస్థలు ఉన్నాయి. మీరు గమ నిస్తే..మీరు గమనించిన ఈ తేడాను కళ్లకు కట్టినట్టుగా మీ గ్రామంలోని ప్రతి రైతన్నకూ చూపవచ్చు. ప్రతి ల్ల చేసిన ఆర్బీకే వ్యవస్థ ప్రతి గ్రామంలోని రైతన్నను చేయిపట్టుకుని నడిపిస్తూ.. ఉంది. రైతన్నకు కొండంత అండగా గ్రామస్థాయిలో నిలబడుతోందిఈ వ్యవస్థల కారణంగా ఎక్కడా లంచాలు లేవు. వివక్ష లేకుండా రూ.3వేలు అవ్వా,తాతల చేతుల్లో నెల మొదటి రోజు పొద్దున్నే అందిస్తున్నాం. ఆదివారమైనా,సెలవురోజైనా వీరంతా క్షేత్ర స్థాయిలో పని చేస్తూ పింఛను ఇస్తున్నారు. ఇతర పౌరసేవలు కూడా ఇవాళ మీ ఇంటికే వచ్చి అందిస్తున్నారు. ఇవన్నీ మనం చేసిన మార్పులు. మనం తీసుకుచ్చిన వ్యవస్థల వల్లే సాధ్యమవుతుంది. మీరు గ్రామాల్లో ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి మార్పునూ చెప్పగలగాలి. అలానే వలంటీరు వ్యవస్థపై విపక్షం చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలి. అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ తమీమ్ అన్సారియా-ఐఎఎస్, ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అంధవరాపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, డిపి దేవ్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ రావు డిసిఎంఎస్ గొండు కృష్ణ, గ్రామ/వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్ వాసు దేవ్ రావు, ఎంపీపీలు గొండు రఘురాం, అంబటి నిర్మల, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటాడ పద్మావతి, జెడ్పీటీసీ మార్పు సుజాత, రుప్పా దివ్య, ఏఎంసీ చైర్మన్ ముకళ్ళ తాత బాబు, ఎంపీడీవోలు, ఎంఆర్వో లు, అర్బన్, రూరల్, గార వైఎస్సార్సీపీ అధ్యక్షులు సాధు వైకుంత రావు, చిట్టి జనార్ధన రావు, పీస గోపి, వార్డు ఇంచర్జు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పక్కా ప్రణాళికతో సార్వత్రిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరిపేందుకు తుది సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రెండు నెలలు అత్యంత కీలకమని, ఈ నేపథ్యంలో రానున్న సాధారణ ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లు ఎన్నికల సిబ్బందికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆమె సూచించారు. గిరిజన ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా కలెక్టర్ చెప్పారు. ఈ ప్రాంతంలోని స్థితిగతులను అధ్యయనం చేసి అన్ని శాఖల ప్రభుత్వాధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. విధి నిర్వహణలో ప్రజలందరితో స్నేహపూర్వకంగా మెలిగి వారి సలహాలు తీసుకొని ముందుకు వెళ్తామని కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. అంతకుముందు నూతన కలెక్టర్ మండల రెవెన్యూ కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, మండల రెవెన్యూ కార్యాలయ భవనంలోని స్ట్రాంగ్ రూమ్ ను, పెదలబుడు గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, స్థానిక తహసీల్దార్ సోమేశ్వర రావు, స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.వెంకటేష్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వేణుగోపాల్, ఈ ఓ పి ఆర్ డి ఎల్. వెంకట్రావు, పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి రాజ్ కుమార్, టి డబ్ల్యూ ఏఇ అభిషేక్, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కర్ణాటక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష
# కొమెడిక్ కి దరఖాస్తుల ఆహ్వానం



విశాఖపట్నం: కర్ణాటకలోని 150కి పైగా ఇంజినీరింగ్ కాలేజీలు, భారతదేశం అంతటా 50 కి పైగా ప్రఖ్యాత ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీల్లో అడ్మిషన్ల కోసం సంయుక్త పరీక్షగా కొమెడిక్ యూ జీ ఈ టీ, యుఎన్ఐ గాజ్ ప్రవేశ పరీక్ష కి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు ఎరా ఫౌండేషన్ పి. మురళీధర్ తెలిపారు. బుధవారం విశాఖలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మే 12 వ తేదీన ఈ ప్రవేశ పరీక్ష జరగనుందన్నారు.గత ఐదు దశాబ్దాలుగా ఉన్నత విద్యలో అగ్రగామిగా కర్ణాటక నిలుస్తోందనీ, విభిన్న కళాశాలల శ్రేణి, అత్యుత్తమ రీతిలో విద్యాపరమైన అవకాశాలు, గ్రాడ్యుయేషన్ అనంతరం అధిక ఉద్యోగ నియామకాలు యొక్క విశేషమైన ట్రాక్ రికార్డ్‌ను పరిగణనలోకి తీసుకుని, ఇంజనీరింగ్‌లో కెరీర్ ను నిర్మించుకోవాలనుకునే వ్యక్తులకు ఇది ప్రాధాన్యత గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఉన్నత విద్య పట్ల రాష్ట్రం యొక్క నిబద్ధత, గణనీయమైన నైపుణ్యం కలిగిన నిపుణుల సమూహాన్ని పెంపొందించిందనీ, గణనీయమైన రీతిలో ప్రపంచ డిమాండ్‌ను ఆకర్షించిందన్నారు. ఈ ఏకీకృత పరీక్ష కర్ణాటక అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్ (కే యు పి ఈ సి ఏ)తో అనుబంధించబడిన కళాశాలలు మరియు బీఈ/బీటెక్ ప్రోగ్రామ్‌లను అందించే యు ఎన్ ఐ-గౌజ్ సభ్య విశ్వవిద్యాలయాల కోసం రూపొందించబడిందన్నారు. ఈ ఆన్‌లైన్ పరీక్ష భారతదేశంలోని 200 కి పైగానగరాల్లో, 400 కి పైగా పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుందన్నారు. ఈ ఏడాది లక్ష మంది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని అంచనా వుందని, భారతదేశంలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థులైనా ఈ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తుదారులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ కొమెడెక్ డాట్ ఓ అర్ జీ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ డాట్ యూనీ గాజ్ డాట్ కామ్ లో నమోదు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 01, నుండి ఏప్రిల్ 05, 2024 వరకు ఆన్‌లైన్‌లో పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు.

## ఇండియా -ఫ్రాన్స్ సంయుక్త సమావేశాన్ని నిర్వహించిన కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ



విశాఖపట్నం- కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ, పారిస్ బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్ ఫ్రాన్స్‌లోని సోర్బోన్ యూనివర్సిటీ సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్ ) మరియు డీప్ లెర్నింగ్ (డిఎల్ )పై మూడు రోజుల ఉమ్మడి సమావేశాన్ని న్యూరోసైన్స్ మరియు సంబంధిత రుగ్మతలలో వాటి వినియోగం పై దృష్టి సారించడం కోసం ప్రారంభించింది. ఈ సమావేశం, 2024 ఫిబ్రవరి 19 నుండి 21 వరకు జరిగింది, ఈ రంగంలో భారతీయ ఫ్రెంచ్ నిపుణుల మధ్య సహకారాన్ని మరియు విజ్ఞాన మార్పిడిని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. మానసిక ఆరోగ్య సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఏఐ మరియు ఎంఎల్ తో సాంప్రదాయ పద్ధతులను కలపడం ద్వారా సమగ్ర విధానం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పింది.ఫ్రాన్స్‌లోని సోర్బోన్ విశ్వవిద్యాలయంలోని పారిస్ బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్ గ్రూప్ లీడర్ ప్రొఫెసర్ డేనియల్ రాకోసియాను పరిచయంతో మరియు ఫ్రాన్స్‌లోని సోర్బోన్ విశ్వవిద్యాలయం బయోమెడికల్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ అలెగ్జాండర్ ఎస్కార్యుల్ సంక్షిప్త ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ప్రొఫెసర్ జగన్నాథరావు అతిథులకు స్వాగతం పలికారు. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ అధ్యక్షులు కె.సత్యనారాయణ ప్రారంభోపన్యాసం చేశారు. సమావేశం యొక్క మొదటి రోజు బయోమార్కర్ల ద్వారా మెదడు వ్యాధులను అర్థం చేసుకోవడంపై సెషన్‌లు మరియు మెదడు రుగ్మతలను బాగా అర్థం చేసుకోవడానికి బయోమార్కర్లపై రౌండ్ టేబుల్ చర్చలు జరిగాయి . ప్రముఖ ప్యానెల్ సభ్యులలో సుదోర్ వైస్-ఛాన్సలర్ డాక్టర్. బి . వెంగమ్మ, కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ జె కె ఆర్ శాస్త్రి ఎయిమ్స్ నుండి డాక్టర్ అలెక్స్ రెబెల్లో ఉన్నారు.

# సమస్యల పరిష్కరించకపోతే..అభివృద్ధి పనులను నిలిపేస్తాం..



## 'గ్రేటర్' కాంట్రాక్టర్ల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:వారంలో రోజుల్లో సమస్యలను పరిష్కరించకపోతే... అభివృద్ధి పనులను నిలిపేస్తామని జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ స్పష్టంచేసింది. రోజులు గడుస్తున్నా... సమస్కలను పరిష్కరించడంలో యంత్రాంగం ఆసక్తి చూపించడం లేదని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. మంగళవారం సాయంత్రం జరిగిన కాంట్రాక్టర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో రిజిస్టర్ కాంట్రాక్టర్ల సమస్యలపై పరిష్కారం చూపకపోతే.. నగరంలో చేపడుతున్న మొత్తం అభివృద్ధి పనులను నిలుపువేయాలని అసోసియేషన్ ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకున్నారు. ఎస్‌డిఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) గ్రాంటు ద్వారా చేసిన పనులకు గత ఐదు సంవత్సరాలు నుంచి బిల్లులు పెండింగులో ఉన్నాయని, తక్షణం పెండింగ్ బిల్లులను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమౌళి, సాధూరావు అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' పనులకు కూడా బిల్లులు చెల్లింపుల్లో జాప్యం చేస్తోందని, ఈ కారణంగా పలువురు కాంట్రాక్టర్లు అప్పులుపాలై రోడ్డు పడుతున్నారని పేర్కొన్నారు. జి-20 కోసం చేపట్టిన పనులకు సంబంధించిన పనుల్లో కొన్నింటికే బిల్లులు చెల్లింపులు చేపట్టారని, తక్షణం పెండింగ్‌లో వున్న వాటికి బిల్లులు చెల్లించాలని స్పష్టంచేశారు. ఈఎండి, ఎఫ్ఎస్‌డి, ఎఎస్‌డిల చెల్లింపులకు లయబిలిటీ పిరియడ్ దాటి 18 నెలలు కావస్తున్నా...

ఇప్పటివరకూ ప్రోసెసింగ్ జరగడం లేదని, సంబంధిత అధికారులు తక్షణం ఆ ప్రోసెసింగ్ చేపట్టాలన్నారు. గ్రాంటుకు సంబంధించిన ఈఎండి, ఎఫ్ఎస్‌డి, ఎఎస్‌డిలు అంశంలో... ట్రెజరీ/పిఎంఓ ద్వారా చెల్లింపులు జరిపిన వివిధ గ్రాంటు బిల్లులకు లయబిలిటీ పిరియడ్ దాటినా ఇప్పటివరకూ చెల్లింపులు జరగలేదని, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఈఎండి, ఎఫ్ఎస్‌డ్‌లను చెల్లింపులు జరపాలని కోరారు. జీవీఎంసీ సాధారణ పద్దు బిల్లులను ఎప్పటిలాగే జనరల్ వోచర్ ప్రయారిటీ ప్రకారము అందరికీ బిల్లులు చెల్లింపులు జరిపేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుమారు 200 మంది రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

### విద్యార్థిని విద్యార్థుల వరుస మరణాలను అరికట్టేందుకు

## ప్రత్యేక చర్యలు ఐటీడీఏ పీఓ వి. అభిషేక్



పాడేరు, ఫిబ్రవరి 21,మేజర్‌న్యూస్ :స్థానిక ఐటీడీఏ పరిధిలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాత పడకుండా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ప్రత్యేక దృష్టి సాధించారు.సందర్భంగా రోగాల బారిన పడిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు పాడేరు ఆస్పత్రిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి నిరంతరం పాడేరు ఏ టి డబ్ల్యు ఎల్ రజిని పర్యవేక్షణ చేస్తున్నారు. ఆసుపత్రి లో చేరిన విద్యార్థులను బుధ వారం ఎటి డబ్ల్యువో పరామర్శించారు. అలాగే కేజీహెచ్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించి డిప్యూటీ వారెన్లు ల ద్వారా ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారు . ఎక్కడ ఇటువంటి మరణాలు సంభవిం చకుండా వసతి గృహ నిర్వాహకులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

## ఏపీపీఎస్‌సి పరీక్షలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### -జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:ఈ నెల 25 వ తేదీన నిర్వహించే ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. కంట్రోల్ రూమ్ నం.89242 22888 నకు ఫోన్ చేసి పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చున్నారు.

## ఉక్కు నిర్వాసితుల నిరుద్యోగులకు న్యాయం చేయాలని నూతన ఎస్‌డిసికు విజ్ఞప్తి



గాజువాక,ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: స్టీలు ప్లాంట్ లో ఉపాధి కై ఎదురు చూస్తున్న నిరుద్యోగులు ఏడు వేలకు పైగా ఉన్నారని వారందరికీ స్టీలు ప్లాంట్ లో ఉపాధి కల్పించాలని బుధవారం స్టీలు ప్లాంట్ భూసేకరణ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన డి సునీత కు సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేసారు. గత నాలుగు సంవత్సరాలుగా స్టీలు ప్లాంట్ లో శాశ్వత ఉపాధితో పాటు కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాలు కూడ పొందలేదన్నారు. ఇంటర్వ్యూలకు హాజరై జాబితాలో ఉన్న 260 మంది ఒప్పంద కార్మికుల ఉపాధి కై ఎదురు చూస్తున్నారని తక్షణమే నిర్వాశితులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ డి సి సునీత మేడం మాట్లాడుతు నేను బాధ్యతలు చేపట్టి నాలుగు రోజులు అయ్యిందని, నిర్వాసితుల ఉపాధి విషయమై ఉక్కు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గతం లో కాకినాడ ఎస్ సి కార్పొరేషన్ విభాగం నుంచి బదిలీ మీద ఇక్కడ కు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఎస్ డి సి ని కలిసిన వారిలో సిపిఐ పెదగంట్యాడ కార్యదర్శి యేల్లేటి శ్రీనివాస రావు, పి దుర్గ రావు, వై దేముళ్ళు, ఎన్ తాత రావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



భీమునిపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : జీవీఎంసీ పరిధి 3వ వార్డు కృష్ణాకాలనీ సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 452 మంది రోగులకు వైద్య పరీక్ష నిర్వహించారు. బి. పి., షుగర్, కంటి, దంత, జనరల్ వైద్య పరీక్షలు చేసిన ఉచితము గా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ జోన్ వన్ ఎ. ఎమ్. హెచ్. ఓ. బేవర శ్రీనివాసరావు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మాలది మూర్తిశ్రీ, వైద్యలు డా. కల్యాణ చక్రవర్తి, అఖిల, ప్రవీణ్, హెల్త్ సెక్రటరీ టి. భానుమతి, సచివాలయం సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పై ఆరా..



జి.మాడుగుల,ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:మండలంలోని ఆశ్రమంలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని గిరిజన సంక్షేమ సహాయ అధికారి ( ఏ టి డబ్ల్యు ఓ) తిరుపాల్ సూచించారు.బుధవారం మండలంలోని బందవేది పాఠశాలలో సందర్శించిన ఆయన అక్కడ విద్యార్థుల ఆరోగ్యం పై ఆరా తీశారు. అందులో ఒక విద్యార్థిని ఆరోగ్యం బాగోలేదని గమనించిన ఆయన ప్రధానోపాధ్యాయుడు నుండి వివరాలు సేకరించారు.అనారోగ్యంతో ఉన్న విద్యార్థినికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించలనినయన ఆదేశించారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ తో అందుబాటులో వైద్యం

దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉంటుందని స్థానిక దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య అధికారి పి రాంబాబు చెప్పారు. మండలంలోని కంద్రూంలో బుధవారం ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామంలో కొచ్చినప్పుడు వ్యాధులతో బాధపడుతున్న వారు తప్పకుండా వైద్యం చేయించుకోవాలని సూచించారు. మూఢనమ్మకాలను నమ్మి నాటు వైద్యం చేయించుకోకుండా వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మండల వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు కేహరి ప్రారంభించగా మాజీ సర్పంచ్ కె ఆనంద్, వైద్య సిబ్బంది గిరిజనులు పాల్గొన్నారు.

## వాడ చీపురుపల్లి రామచంద్రమ్మ పండగ పోస్టర్ ఆవిష్కరణ

పరవాడ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:మండలంలో గల వాడ చీపురుపల్లి గ్రామ ఇలవేల్పు రామచంద్రమ్మ పండగ ఈనెల21 వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ,ఉత్సవ కమిటీ చైర్మన్ మాసవరపు అప్పలనాయుడు తెలిపారు. బుధవారం అమ్మవారి పండగ సందర్భంగా గ్రామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల వివరాలతో కూడిన గోడ పత్రికను గ్రామ పెద్దలతో కలిసి అప్పలనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి పండుగ సందర్భంగా గ్రామంలో భారీ ఎత్తున విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడంతో పాటు 25, 26 ,27 తేదీల్లో (3 రోజులు) పాటు గ్రామంలో పలుచోట్ల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అమ్మవారి పండగ సందర్భంగా అమ్మవారి ఆలయం ను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పి ఉత్సవ కమిటీ చైర్మన్ మాసవరపు అప్పలనాయుడు , వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు,



కన్వీనర్ కె తాతాజీ, ఎంపీటీసీ గెద్దం చంద్రరావు, జి నానాజి, గ్రామ పూజారులు కె అప్పలనాయుడు బురద ముత్యాలు, కె ముత్యాల నాయుడు, ఎక్స్ ఎంపీటీసీ శ్రీరామ్ మూర్తి , రమణ మూర్తి, గౌతం, సన్ని, చిన్న, వీరభద్రరావు, శంకరరావు, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## వైసీపీ ఆధ్వర్యంలోనే ఎన్నడూ లేని విధంగా పద్మనాభం మండలం అభివృద్ధి

### లోకేష వ్యాఖ్యలను ఖండించిన ఎంపీపీ రాంబాబు, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు



పద్మనాభం, ఫిబ్రవరి21, మేజర్ న్యూస్: భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం పద్మనాభం మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పలు అభివృద్ధి పనులను చేపట్టారని ఎంపీపీ కె.రాంబాబు, పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు అన్నారు. బుదవారం పద్మనాభంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేషబాబు భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని మాట్లాడిన మాటలను వారు తీవ్రంగా ఖండించారు. పద్మనాభం మండలంలో సుమారు వంద కోట్లతో పలు అభివృద్ధి పనులు చేసారని వారు అన్నారు. కోట్లాది రూపాయలతో పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణం, అనంతుని ఘాట్ రోడ్డు నిర్మాణం, పద్మనాభం నుండి రెడ్డిపల్లి రోడ్డు నిర్మాణం జరగడం లోకేషకు కనిపించకపోవడం శోచనీయమని వారు ఆరోపించారు. అలాగే కోట్లతో నాడూనేడూ పథకం కింద పాఠశాలలను, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం లోకేష కళ్లకు కనిపించలేదా అని వారు మండి పడ్డారు. పద్మనాభం మండలం అభివృద్ధిపై బహిరంగ చర్చికు సిద్ధమని వారు సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్యాసినాయుడు, ఆదిబాబు, బంగారప్పడు, పద్మనాభం, నారాయణరావు, మరగడ అప్పారావు, అప్పలరసజు, బాస్కర్ పాల్గొన్నారు.

## ఉత్కర్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఆరోగ్య సదస్సు

మాధవ ధార మేజర్ న్యూస్ :- ..ఈ మేరకు జైలు రోడ్డు సమీపంలోని రామకృష్ణ పురం కాలనీ. లేడీగైనకాలజిస్ట్ డాక్టర్ ఉషా రాణి మాట్లాడుతూ ప్రతి నెలా పీరియడ్స్ ఆడవారిని పలకరిస్తాయి. సాధారణంగా మహిళలకు పీరియడ్స్ వచ్చిన సమయంలో రక్తస్రావం అవుతుందన్న విషయం తెలిసిందే. గర్భాశయం లోపలి గోడలని కప్పుతూ ఉండే మృదువైన ఎండోమెట్రియమ్ అనే పొర ప్రతి నెలా బాగా ఎదిగి, మందంగా తయారై, అధిక రక్త ప్రసరణతో గర్భధారణకు సంసిద్ధంగా ఉంటుంది. నెలమధ్యలో విడుదలయ్యే అండం, వీర్యకణంతో కలసి ఫలదీకరణం చెంది పిండం ఏర్పడితే ఈ ఎండోమెట్రియమ్ పొర ఆ పిండానికి కావలసిన రక్తసరఫరాను, పోషకాలను అందిస్తూ అది గర్భాశయంలో అతుక్కుని ఎదగడానికి తోడ్పడుతుంది. గర్భధారణ జరగని పరిస్థితులలో ఈ ఎండోమెట్రియమ్ పొర ప్రతి నెలా బ్లీడింగ్ రూపంలో బయటకు వస్తుంది అని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్ యం. లక్ష్మి మరియు గ్లోబల్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ వాసిం పాల్గొన్నారు...

## జ్వరాలపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- జ్వరాలపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటిడిఏ పిఓ వి అభిషేక్ స్పష్టం చేసారు. కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఏనెలల్లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు నమోదవుతాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచిని పేషెంట్లతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో మందులు నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. త్వరలోనే దోమల మందు పిచికారీ పనులు చేపడతామన్నారు. వైద్యాధికారులు , వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి వైద్య సేవలు అందించాలని సూచించారు. గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు.ప్రాథమిక దశలోనే పటిష్టమైన పునాదులు వేయండిప్రాథమిక పాఠశాలలోనే విద్యార్దుల భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేయాలని ఐటిడిఏ పిఓ స్పష్టం చేసారు. సాగర గ్రామంలో రూ 5.90 లక్షలతో ఆధునీకరించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని బుధవారం ప్రారంభించారు. విద్యార్దులకు రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఏ అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వనియోగం చేసుకుని పిల్లలను ఉన్నతంగా చదివించాలని తలిదండ్రులకు సూచించారు. బడి ఈడు పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలని స్పష్టం చేసారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణుగోపాల్, ఎ ఇ అభిషేక్, సాగర సర్పంచ్ తవుడమ్మ, స్వఛ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, ఎంపిటిసి దేవదాసు తదితరులు పాల్గొన్నారు

## మాతా శిశు మరణాలు జరగ కుండా క్షేత్ర స్థాయిలో చర్యలు చెప్పట్టాలి

### జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ధికారి డాక్టర్ జమాల్ భాషా

పాడేరు :ఫిబ్రవరి 22,మేజర్ న్యూస్ :లమాతా శిశు మరణాలు జరగకుండా క్షేత్ర స్థాయి లో చర్యలు తీసుకోవాలని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమాల్ భాషా వైద్యాధి కారులకు, క్షేత్ర స్థాయి సిబ్బంది కి పిలుపునిచ్చారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో వైద్యులు, వైద్య సిబ్బంది తో మాతా శిశు మరణాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... జిల్లా లో ఎక్కడ కూడా మాతా శిశు మరణాలు జరగ కుండా వైద్యులు, వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గర్భిణీలకు ఎప్పటికప్పుడు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తూ అవసరమైన మందులు, స్కెనింగ్ పరీక్షలు చేయాలనీ,ఐరిక్స్ కేసులు ముందుగానే ఆసుపత్రి లలో తరలించాలని ఆదేశించారు. గర్భిణీ లతో పాటు బాలింతాలు శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ అందరికి మెరుగైన వైద్య సేవాలు



అందించాలిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెట్ డాక్టర్ కృష్ణారావు, డి ఐ ఓ డాక్టర్ సాధన, డి పి హెచ్ ఎన్ ఓ భూలోకమ్మ లతో పాటువైద్యలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిడబ్ల్యూసి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



గాజువాక, మేజర్ న్యూస్:మాఘ పౌర్ణమి సందర్భంగా గంగవరం ఉక్కు సి. డబ్ల్యు సి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి . ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కె. ఎస్ .ఎన్ రావు క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ యువకులకు క్రీడా పోటీలు నిర్వహించి వారి లోని నైపుణ్యాన్ని వెలికతీసేందుకు క్రీడలు దోహద పడతాయని అన్నారు. గంగవరం ఉక్కు సి.డబ్ల్యు సి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. క్రీడా కారులకు క్రికెట్ , వాలీ బాల్, వింద్ బాల్ పోటీలు నిర్వహించారు. క్రీడల ప్రారంభ కార్యక్రమం లో ఉక్కు గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. మసేన్ రావు , చీకటి శ్రీనివాస్ , పల్లెటి పోలయ్య , ఉక్కు సి. డబ్ల్యు సి . కార్యదర్శి పేర్ల సత్యారావు , కోశాధికారి కె. పోతన్న పాల్గొన్నారు .

## క్రీడలతో మానసిక ఉల్లాసం

జి.మాడుగుల మేజర్ న్యూస్. ఫిబ్రవరి 21.క్రీడలతో మానసిక ఉల్లాసం పాటు మంచి స్నేహం లభిస్తుందని జి.మాడుగుల ఎస్సై శ్రీనివాస్ రావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈరోజు సి ఆర్ పి ఎఫ్ 198 బెటాలియన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహిం చారు , ఈ క్రీడలో ఆరు వాలీబాల్ టీములు పాల్గొనగా గూపిగెడ్డ గ్రామానికి చెందిన టీం మొదటి విజేతగా కరకపల్లి గ్రామానికి చెందిన జట్టు రెండవ విజేతగా గెలుపొందారు గెలుపొందిన వారికి డిప్యూటీ కమాండర్ భగత్ సింగ్ చేతులమీదుగా బహుమతులు మరియు టీ షర్ట్ లను అందజేశారు అలాగే ఆటలో పాల్గొన్న మిగతా టీములకు వాలీబాల్ నెట్లను అందించారు ఈ కార్యక్రమంలో సి ఐ రమేష్, ఎస్ ఐ శ్రీనివాస్ సి ఆర్ పి ఎఫ్ ఇన్చార్జ్ సెన్స్ రాజ్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారుజి మాడుగుల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈరోజు సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు , ఈ క్రీడలో ఆరు వాలీబాల్ జట్లు పాల్గొనగా గూపిగెడ్డ గ్రామానికి చెందిన టీం మొదటి విజేతగా, కరకపల్లి గ్రామానికి చెందిన జట్టు రెండవ విజేతగా గెలుపొందారు గెలుపొందిన వారికి డిప్యూటీ కమాండర్ భగత్ సింగ్ చేతులమీదుగా బహుమతులు మరియు టీ షర్ట్ లను అందజేశారు .అలాగే ఆటలో పాల్గొన్న మిగతా టీములకు వాలీబాల్,



నెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సి ఐ రమేష్, ఎస్ ఐ శ్రీనివాస్ సి ఆర్ పి ఎఫ్ ఇన్చార్జ్ సెన్స్ రాజ్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



మద్రిపాలెం,ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు బెంగళూరుకు చెందిన కోఆర్డినేస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. ఈ క్యాంపస్ డ్రైవ్ లో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు 14 మంది ఎంపికయ్యారు. ఎంపిక అయిన విద్యార్థులకు వార్షిక వేతనంగా మూడున్నర నుండి 7 లక్షల వరకు అని సమస్త ప్రతినిధులు తెలియజేశారు. ఈ ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీధర్ పట్నాయక్ వివిధ విభాగాల అధిపతులు అభినందించారు. ఈ క్యాంపస్ డ్రైవ్ ను కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ హడారి తులసి నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు.

## చలో విజయవాడ కు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



పాయకరావుపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:నిరుద్యోగుల సమస్యల పై మరియు మెగా డీఎస్సీ డిమాండ్ కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు విజయవాడలో జరగనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాయకరావుపేట నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మరియు అరుకు పార్లమెంట్ ఇంచార్జ్ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు విజయవాడకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు ఇంచార్జ్ సనపల అన్నాజీ రావు,మారో ఇంచార్జ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్యపతి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి,కోటవురట్ల మండల ప్రెసిడెంట్ కొప్పెర్ల వెంకటపతి రాజు,అనకాపల్లి జిల్లా మహిళ అధ్యక్షురాలు సుంకర సూర్యావతి మరియు సీనియర్ నాయకుడు నడింపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి ప్రసాద్‌కు ఉత్తమ కార్యకర్త అవార్డు

### కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి టిడిపిలో గుర్తింపు



చోడవరం ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్- చోడవరం పట్టణానికి చెందిన బొబ్బిలి ప్రసాద్ కు తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా అవార్డు వరించింది. పార్టీని బలోపేతం చేసేందుకు అందించిన సేవలకు గుర్తుగా ఈ అవార్డు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతుల మీదగా ప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, టిడిపి ప్రధాన కార్యదర్శి ముదుసు గోవింద, మాజీ జడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ తదితరులు అభినందించారు.

## వాలంటీర్లకు అభినందన కార్యక్రమం



పాయకరావుపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:పాయకరావుపేట పరిధిలో ఉన్న సచివాలయాల్లో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు బుధవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవా మిత్ర,సేవ రత్న,సేవ వజ్ర అవార్డులు అందించడంతోపాటు శాలువ,ప్రశంసా పత్రాలు,నగదు బహుమతులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను,దనిశెట్టి బాబురావు,వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి బుజ్జి,ఇసరపు తాతారావు, ఎంపీడీవో కే. స్వప్న,వార్డు మెంబర్లు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## చిన్నారిని కిడ్నాప్ చేసే ప్రయత్నం

### స్థానికులు పట్టుకుని చితకబాదిన సంఘటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 21: మూడేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేయబోయి స్థానికులకు చిక్కిన ఓ వ్యక్తి వారి చేతిలో చావుదెబ్బలు తిన్నాడు. వివరాలిలా ఉన్నాయి. అక్కయ్యపాలెంలో బుధవారం ఉదయం ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. ఎవరి పనుల్లో వారుండగా నందగిరినగర్ సమీపంలోని ఓ ఇంట్లోకి నేరుగా సదరు వ్యక్తి (30) దూరాడు. ఇంట్లో ఆడుకుంటున్న మూడేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేయబోయాడు. స్థానికులు అప్రమత్తమై ఆ వ్యక్తిని స్తంభానికి కట్టేసి దాడి చేశారు. అనంతరం ఫోర్త్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ఆయన మానసిక స్థితిపై ఆరా తీస్తున్నామని పోలీసులు వెల్లడిరచారు. గత రెండ్రోజులుగా అనుమానితుడు అదే ప్రాంతంలో తిరుగుతున్నాడని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## సత్య కళాశాలలో పల్సర్ బైక్ రమణ పాట వీడియో పోస్టర్ విడుదల



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తేదీ 21-2-2024 న పల్సర్ బైక్ రమణ సలుపు పాట యొక్క వీడియో పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. రమణ మన విజయనగరం జిల్లా లో ఒక గ్రామం నుంచి వచ్చి తనదైన శైలిలో జానపద గీతాలను ఆలపించి తన పాటను సినీమాలో కూడా తీసుకొన్నారంటే ఎంత ధృఢ సంకల్పం అతనికి ఉందో అందరికి అర్థమవుతోంది. ఇలాంటి వారిని యువత స్ఫూర్తి గ తీసుకొని వాళ్లకు ఇష్టమయిన రంగం లో అభివృద్ధి చెందాలనుకొనే వారికి రమణ ఒక ఉదాహరణ.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్. ఎం. సత్య వేణి, శ్రీ. ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ. బి. సూరపు నాయుడు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### బాబా ఖాదర్ వలీ 65వ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న

## అవనాపు భావన విక్రమ్ దంపతులు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: విజయనగరం బాబామెట్ట లో జరుగుతోన్న హాజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలీ 65వ మహా సూఫీ సుగంధ (ఉరుసు) మహోత్సవంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ గారు, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు పాల్గొన్నారు. బుధవారం బాబామెట్టలో ఖాదర్ వలీ దర్గాకు చేరుకున్న అవనాపు దంపతులకు దర్గా మరియు దర్బార్ షరీఫ్ ముహమ్మద్ ఖలీలుల్లా గారు సాదర స్వాగతం పలికారు. ఖాదర్ బాబా దర్బార్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ గారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా బాబా ఉరుసు ఉత్సవంలో భక్తజనం పాల్గొనడం విశేషమన్నారు. ఎక్కడా,ఎన్నడూ జరగని విధంగా ఖాదర్ బాబా దర్గాలో నిత్యాన్నదాన క్రతువు జరగడం మహా అద్భుతమని ఆయన అభివర్ణించారు. బాబా దయతో ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండాలని అవనాపు విక్రమ్ గారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన నాయకులు మద్దిల నారాయణరావు, సంపత్ ఖాదర్, ముని ప్రవీణ్, ప్రశాంత్, ఏలుసూరి విశ్వేశ్వరరావు, దర్గా నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడుకు ఘన సన్మానం



గరుగుబిల్లి, ఫిబ్రవరి21 ,మేజర్ న్యూస్ :ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుకు తోట పల్లి దేవస్థానం సిబ్బంది ఘనం గా సన్మానించారు. శ్రీవెంకటేశ్వ ర స్వామి, మరియు పద్మావతి అమ్మవార్ల పరిణయముకు హాజరైన ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు స్వామివారికి ప్రత్యే క పూజలు నిర్వహిచారు. అనంతరం దేవస్థానం కార్య నిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ, తోటపల్లి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనారాయణలు శాలువ కప్పి ఘనంగా సన్మా నించారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడుకు ఆశీర్వచనములు అందజేశా రు. ఈకార్యక్రమంలో దేవస్థా నం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు మరిశర్ల బలరాము నాయుడు మార్కొండ మురళి నాయుడు, పేడారపు పోలి రాజు, తదితరులు పాల్గొ న్నారు.

## ఎస్సి రైతులకుభూములపై శాశ్వతహక్కు కల్పన

### హక్కుపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి...



గరుగుబిల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పాలన సాగిస్తున్నా రని ఈ నేపథ్యంలో దీర్ఘకాలి కంగా భూములు సాగు చేస్తున్న రైతులకు శాశ్వత హక్కులు కల్పించడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ%శీ% శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామానికి చెందిన నిరుపేద ఎస్సీ రైతు కుటుంబాలకు గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందజేసిన భూము లకు సంబంధించి బుధవారం శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావే శంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ఇప్పటికే రైతులు సాగు చేసుకున్న భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీకి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతుల్లో ఆనందానికి అవధులు లేవ న్నారు. నాగూరు గ్రామానికి చెందిన నిరుపేద ఎస్సీ రైతులు కారు రాముడమ్మ, కొప్పర పారమ్మ ,మండంగి కౌసల్య, రెడ్డి సాయి లకు దాదాపు ఏడున్నర ఎకరాల భూములకు సంబంధించి శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మి నాయుడు ,వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొత్స అప్పల నాయుడు, కేతిరెడ్డి అచ్యుత రావు ,అక్కేన వెంకటనా యుడు ,మిరియాల సింహా చలం ,తదితరులు పాల్గొ న్నారు.

## నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ యం.మల్లయ్య నాయుడు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ యం.మల్లయ్య నాయుడు అన్నారు. ఈరోజు కే ఎల్ పురం ప్రాంతంలో పలుచోట్ల పర్యటించారు. స్థానికంగా నెలకొన్న పారిశుధ్య పరిస్థితిని గమనించారు. అక్కడక్కడ డెబ్రీస్ గుట్టలుగా పడి ఉండడాన్ని చూసి సంబంధిత సిబ్బందిని హెచ్చరించారు. పేరుకుపోయిన చెత్తాచెదారాలు, డెబ్రీస్ వంటివి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని చెప్పారు. అలాగే వీధులలో ఉన్న అల్పాహార దుకాణాలను గమనించారు. పాలిథిన్ సంచులలో టిఫిన్లను, వేడి వేడి పదార్థాలను వేయడానికి చూసి దుకాణదారులను మందలించారు. ఇకనుంచి వినియోగదారులకు పాలిథిన్ కవర్లలో వేడి పదార్థాలను వేసి ఇవ్వరాదని చెప్పారు. అలాగే కొనుగోలుదారులు కూడా టిఫిన్ బాక్సులు వంటివి తెచ్చుకొని ఆహార పదార్థాలను తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తాము కృషి చేస్తున్నామని, అయితే ప్రజా సహకారం కూడా ఇందుకు అవసరమని అన్నారు. పాలిథిన్ వాడకం వలన ప్రజారోగ్యం దెబ్బతినడమే కాకుండా, పర్యావరణం పై కూడా అధిక ప్రభావం చూపుతోందని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాలిథిన్ వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంకు జూనియర్ కళాశాల మంజూరు

### ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి కృతజ్ఞతలుతెలిపిన సర్పంచ్ ఇందుమతి

### ఈఏడాదినుంచి తరగతులు ప్రారంభం




గరుగుబిల్లి, ఫిబ్రవరి21, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఇంతవరకు జూనియర్ కళాశాల లేకపోవ డంతో పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలతో పాటు వేరే ప్రాంతాలలో ఇంటర్మీ డియట్ చదువుతున్నారు. అయితే ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్ చదవనున్న ఈ ప్రాంతానికి చెందిన విద్యా ర్థులకు ఇకపై ఇబ్బందులు తొలగ నున్నాయి. విద్యాభి వృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసు కోవడంతో మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పా టుకు చర్యలు చేపడుతూ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తు న్నారు. ఈ ఏడాది జూన్ నుంచి కళా శాలలు ప్రారంభంకాను న్నాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి గతంలో మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం నియోజ కవర్గ%శీ% శాసనసభ్యులు పాము ల పుష్పశ్రీవాణి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈమేరకు గరుగుబిల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణికి సర్పంచ్ ఇందుమతి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు కు సంబంధించి ఉత్తర్వులు అందాయని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ఎల్ పాత్రుడు తెలిపారు.

## తోటపల్లిలోపలు సాంస్కృతిక కార్యక్రమాలు

### ఈఓసూర్యనారాయణ ,ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సత్యనారాయణలు

### గోవిందనామస్మరణతో మార్మోగిన తోటపల్లి



గరుగుబిల్లి ,ఫిబ్రవరి 21 ,మేజర్ న్యూస్ :తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా పలు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి తిరువీధి మహోత్సవం సందర్భంగా కోలాటం ప్రదర్శనను ఏర్పాటు చేశారు. తిరువీధి మహోత్స వంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా స్వామివారి తిరువీది మహో త్సవంలో భాగంగా తోటపల్లి గ్రామం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఈకార్యక్రమంలో తోటపల్లి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్య నారా యణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బోను వాగ్దేవి, దేవస్థానం సిబ్బం ది గంట శ్రీధర్ నాయుడు, మరిశ ర్ల బలరాంనాయుడు, మార్కొం డ మురళినాయుడు , పేడా రపు పోలిరాజు తదిత రులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు పరిశీలన

### పార్వతీపురం,పాలకొండ ఆర్డీవోలు హేమలత, రమణలు



గరుగుబిల్లి, ఫిబ్రవరి21, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సమీపంలోని ఉద్యాన కళాశాలలో స్ట్రాంగ్ రూములను పార్వతీపురం , పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికా రులు కే హేమలత, రమణలు పరిశీలించారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాలకు సంబం ధించి ఉద్యాన కళాశాలలో ఓట్లు లెక్కింపు చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆర్డీవోలు పేర్కొన్నారు .ఈమేరకు ముంద స్తుగా స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ నిర్వహణ తోపాటు వాహనాలు పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరిశీలన లో డివిజనల్ సర్వే అధికారి కరణం సూర్యారావు, ఉప తహసిల్దార్ లు పెళ్లూరి సత్యలక్ష్మి కుమార్ ,తూముల వెంకట రమణ ,మండల సర్వే యర్ బంకపల్లి శ్రీనివాసరావు , సన్యాసినాయుడు, తదితరులు ఉన్నారు.

## మీడియాపై దాడి అంటే ప్రజలపై దాడి చేసినట్టే...

### దాడీ చేసిన వారి పై కఠినంగా శిక్షించాలి

### టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి



పాడేరు,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ : ఆంధ్రజ్యోతి విలేకరులపై దాడిని ఖండించడం జరిగింది. అది మరువక మునుపే ఈనాడు కార్యా లయం పై దాడి చేయడం చాలా బాధాకరమని ఇది ముమ్మాటికీ పిరికి పందా చర్య అని దారెలా సర్పంచ్ పాంగి. పాండు రంగ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అయన మీడియతో మాట్లాడుతూ.. మీడియాపై దాడి అంటే ప్రజలపై దాడి చేసినట్టే నని, ప్రజా స్వామ్యంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాపాలన సాగిస్తుందని, పత్రిక స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వం పత్రిక స్వేచ్ఛను కాలా రాస్తుందని, మీడియాపై,విలేకరులపై దౌర్జన్యంగా దాడి చేయడం చాలా దుర్మార్గమని, ప్రజా వ్యతిరేక విధానాలను వైసీపీ ప్రభుత్వం అవాలం బిస్తుందాని, విలేకరులపై దాడి చేసినవారిపై కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు.

## జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్, : పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు జీ తెలుగు సన్నాహాలు ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు . ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందని . అంతేకాదు ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోందని - డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోందన్నారు 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోందని విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్అండ్ ఆడిషన్స్ నిర్వహించనుందని . నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోందని . ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 25న) రోజు, శ్రీ ఆచార్య జూనియర్ కాలేజీ, హెరిటల్ టైకూన్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయని . ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబర్కు కాల్ చేయవచ్చన్నారు

### అత్యంత వైభవంగా హజరత్ సయ్యద్ బాబా ఖాదర్ వలి

## 65 వ మహా సుగంధ ఉరుసు మహోత్సవం..



విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 21: (మేజర్ న్యూస్): ప్రేమామయుడు, సత్య వర్తునుడు, దయార్ద్ర హృదయుడు, విజయనగరం అధ్యాత్మిక చక్రవర్తి, హజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలి ర.అ. వారి 65వ మహా సూఫీ సుగంధ మహోత్సవం బుధవారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. దేశ సమైక్యత పరిఢవిల్లేలా కుల, మత, ప్రాంత, ధనిక, పేద తారతమ్యత లేకుండా దేశ నలుమూలల నుంచి తరలి వచ్చిన అశేష భక్త జనంతో బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా, దర్బార్ కిక్కిరిసిపోయింది. ఉరుస్ మహోత్సవంలో విశేష ఘట్టం బుధవారం జరిగింది. ఖాదర్ బాబా ప్రియ శిష్యులు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి సూఫీ ఆధ్యాత్మిక వారసులైన చీమల పాడు సూఫీ పీఠాధిపతి మొహమ్మద్ ఖ్వాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరి, విజయనగరం దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డా. మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ నేతృత్వంలో అశేష బాబా భక్తులు, ప్రేమికులతో కలిసి ఖాదర్ బాబా వారి చిత్ర పటాన్ని చాదర్, పూలు, సుగంధ ద్రవ్యాలతో ఒక ప్రత్యేక వాహనంపై ఉంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీర్ మేళా ఖవ్వాలీలతో దర్బార్ షరీఫ్ నుంచి నగర పుర వీధుల్లో భారీ ఊరేగింపు గా వెళ్లి భక్తులకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా దారి పొడుగునా భక్తులు బాబా వారికి కొబ్బరికాయలు కొట్టి, పూల దండలు వేసి, కరెన్సీ నోట్ల దండలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. సందల్ అనంతరం దర్గాలోని బాబా దివ్య సమాధికి సుగంధం చాదర్, పూలు సమర్పించారు. అశేష భక్తుల కోసం భారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధన అర్ధ రాత్రి వరకు నిర్విరామంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఉరుస్ సందల్ లో అనేక మంది ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాబా దర్గాను దర్శించుకున్నారు

## ఘనంగా స్వామివారి కల్యాణం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 21 ,మేజ ర్ న్యూస్: ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవమును అందరి సహకారంతో ఘనంగా నిర్వ హించామని దేవస్థానం కార్య నిర్వ హణాధికారి వి వి సూర్యనారాయణ ,తోటపల్లి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యన్నారాయణలు వెల్లడించారు. ఈ మేరకు తోటపల్లి దేవస్థానంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.స్వామివారి కళ్యాణ మహోత్సవంకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిం దన్నారు. కళ్యాణ మహోత్స వ%శీ%కు హాజరయ్యే భక్తులు ఎటువంటి ఇబ్బందులు మరియు అసౌకర్యంకు గురి కాకుండా ఉండేలా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవారి కళ్యాణం జరిపించు కున్న భక్తులకు ప్రత్యేక ప్రసాదా లను అందజేయడం జరిగిందని ఈవో సూర్యనారాయణ తెలి పారు.

## సేవా మిత్రలకు ఘనసన్మానం



గరుగుబిల్లి ,ఫిబ్రవరి 21, మేజర్న్యూస్ : మండలంలోని నాగూరు సచివాలయం పరిధిలో నాగూరు, చిలకాము గ్రామాలకు సంబంధించి సేవా మిత్రలుగా ప్రభుత్వం గుర్తించిన గ్రామ వాలంటీర్లను బుధవారం గ్రామపంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష , గ్రామపంచా యతీ కార్యదర్శి ఎస్ సంధ్యలు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు వందనం కార్య క్రమంలో భాగంగా సేవామిత్ర లకు ఎంపికైన వాలంటీర్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ శిరీష మాట్లాడుతూ నామ మాత్రపు గౌరవవేతనానికి సేవా దృక్పథంతో పనిచేస్తున్న వాలంటీర్లును సత్కరించడం సముచితమన్నారు. వాలంటీ ర్లు సమాజంలో మంచి గుర్తింపు పొందారన్నారు. ఈకార్యక్రమం లో శ్రీ చంద్రశేఖరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మినాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చ అప్పలనాయుడు, అక్కేన వెంకట నాయుడు ,కేతిరెడ్డి అచ్యుతరావు ,తదితరులు పాల్గొన్నా రు.

## అభివృద్ధి సంక్షేమానికి రెండు కళ్ళు వాలంటీర్లు



లావేరు మేజర్ న్యూస్ 21 స్థానిక మండలంలో ఈరోజు వాలంటీర్ల వందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గొర్లు కిరణ్ అవసరం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన వాలంటీర్లు సేవా మిత్ర సేవారత్న సేవా వజ్ర అవార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా వాలంటీర్లు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లను నియమించడం జరిగింది అని చెప్పారు వీరు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే పనిచేయడం జరిగిందని కొనియాడారు వాలంటీర్ వ్యవస్థ వలన ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వెళ్లడం జరిగిందని తెలిపారు వీరికి ఇచ్చిన గౌరవ పారితోషకం తక్కువైనప్పటికీ వాలంటీర్లు ప్రభుత్వానికి ఎంతో మేలు చేయడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రక్తం బాలకృష్ణ జడ్పిటిసి మీసాల సత్యమనాయుడు మండల కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు బుడత వలస సర్పంచ్ రౌతు సురేంద్ర రేవల్ల నాగేశ్వరరావు కన్వీనర్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా బుడత వలస వాలంటీర్ కు సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ అదేవిధంగా ఈ కార్యక్రమంలో కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు

## సేవాభావంతోపనిచేసిన వాలంటీర్లుకు సత్కారం



గరుగుబిల్లి, ఫిబ్రవరి21, మేజ ర్ న్యూస్: సేవాభావంతో పని చేసిన గ్రామ వాలంటీర్లకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహిం చిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు వాలంటీ ర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రావివలస సచివాలయం పరిధిలోని రావివలస లకనాపురం గ్రామాలకు చెందిన వాలంటీర్లను బాపూజీ నాయు డుతో పాటు ఎంపీడీవో పైల సూర్యనారాయణలు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ నామమాత్రపు గౌరవ వేతనం తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుస్తున్న వాలంటీర్లును ప్రభుత్వం తోపాటు ప్రజలు కూడా గుర్తిం చుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరడ బిల్లి జనార్ధనరావు ,మరిశర్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ వేయండి:ప్రమాదాలను అరికట్టండి



విజయనగరం కలెక్టరేట్ ఫి బ్ర వ రి 2 1 ( మే జ ర్ న్యూస్):స్థానిక 42వ డివిజన్, కామాక్షినగర్ లో శ్రీ చైతన్య స్కూల్ ముందు స్పీడ్ బ్రేకర్లు వేసి, ప్రమాదాలను అరికట్టాలని విజయ నగరం పట్టణ అభివృద్ధి వేదిక కన్వీనర్ త్యాడ రామకృష్ణారావు(బాలు) కోరారు. ఈసందర్భంగా బుధవారం ఉదయం జాతీయ రహదారుల డివిజనల్ కార్యాలయంలో సీనియర్ సూపెరెం డెంట్ రమణకు వినతిపత్రాన్ని సభ్యులు ముదిలి శ్రీనివాసరావు తో కలసి అందజేశారుఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ స్కూల్ పెట్టే సమయంలోనూ, విడిచిపెట్టే సమయంలోనూ విద్యార్థులు ఒకేసారి బయటకు రావటంతో విపరీతంగా వాహనాలు రద్దీతో నిలిచిపోవడంతో స్పీడ్ బ్రేకర్స్ లేక వాహనాలు వేగరంగా వెళ్ళటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దీనితో విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని, స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. సంబంధిత అధికారి సానుకూలంగా స్పందిస్తూ డి.ఈ. దృష్టిలో పెట్టి చేద్దామని తెలిపారు

# బేబీ నాయనా ఆరోపణలును తిప్పి కొట్టిన ఎమ్మెల్యే శంభంగి

### - మీ అన్న మంత్రిగా ఉన్నప్పుడు కనీసం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పట్టించుకోలేదు
### - నేడు ప్రభుత్వ ఆసుపత్రి, స్కూల్ అభివృద్ధి ని చూడండి



**బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మీ అన్న సుజయ్ కృష్ణ రంగారావు మంత్రి గా ఉన్నప్పుడు బొబ్బిలి నియోజకవర్గం నాకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తనపై బేబీ నాయనా చేసిన విమర్శలను తిప్పికొట్టారు.అనంతరం టీడీపీ నాయకుడు బొబ్బిలి కి 15 సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిలో ఉండి, మంత్రి గా చేసి కూడా కనీసం బొబ్బిలి ప్రభుత్వ హాస్పిటల్ ను బాగుచేసుకో లేక పోయారు అని,ప్రభుత్వ హాస్పిటల్ కు ఒక పర్మినెంట్ అంబులెన్స్ ను అందుబాటులో తెలేక పోయారు. వైఎస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఇప్పుడు వెళ్లి ప్రభుత్వ హాస్పిటల్, స్కూల్స్ బొబ్బిలిలో వెళ్లి చూస్తే నేను చేసిన అభివృద్ధి ఏంటో కనిపిస్తుంది అని అన్నారు.బొబ్బిలి కి మోడల్ పోలీస్ స్టేషన్, కొత్త గా తహశీల్దార్ కార్యాలయం అన్ని నా హయం లోనే ప్రారంభం అయ్యాయి అని తెలిపారు. కొత్త గా పారాది బ్రిడ్జి, బొబ్బిలి కోర్టు నిర్మాణం కూడా చేపట్టాను అని, ఇప్పటికే బొబ్బిలిలో రోడ్లు నిర్మాణం పూర్తి చేశాను.బొబ్బిలి కి రెవెన్యూ డివిజన్ కూడా నేనే ముఖ్య మంత్రి తో మాట్లాడి తెచ్చాను అని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు అన్నారు. అనేక సంక్షేమ పథకాలు రూపాయి కూడా లంచం తీసుకోకుండా మా వాలంటీర్స్ నిజాయితీ గా అందిస్తున్నారు. అని అదే మీరు పదవిలో ఉన్నప్పుడు ఒక్కరికైన పథకాలు లంచం తీసుకోకుండా అందించారా? అని సవాల్ విసిరారు. జన్మభూమి కమిటీ పేరుతో ఎలా దోచుకున్నారో ప్రజలు కు తెలుసు అని తెలిపారు. ఈయనతో పాటు చిన్న పాల్గొన్నారు.

# రెండవరోజు కొనసాగిన జిందాల్ భూనిర్వాసితుల నిరసన దీక్ష

### తమ సమస్యలు పరిష్కరించేవరకు దీక్ష కొనసాగిస్తామని వెల్లడి



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** తమకు న్యాయంగా రావాల్సిన బకాయిలు ఇవ్వాలని, తమకు పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, జిందాల్ అల్యూమినా కంపెనీ భూ నిర్వాసితులు చేస్తున్న నిరసన బుధవారానికి రెండవ రోజుకు చేరింది,ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ .2008వ సంవత్సరంలో జిందాల్ అల్యూమినా కర్మాగారం ఏర్పాటు చేస్తామంటే తమ భూములు అప్పట్లో గల ధరకు ఇచ్చామని, పరిశ్రమ ఏర్పాటు కాకముందే మీకు మా కంపెనీలో షేర్ల ద్వారా భాగస్వాములు చేస్తామని కంపెనీ నమ్మించిందని తెలిపారు. 16 సంవత్సరములు గడిచిననూ ఎటువంటి పరిశ్రమ రాని కారణంగా భూములు ఇచ్చిన పేద గిరిజనులైన తమ బ్రతుకులు అధ్వాన్నంగా తయారై రోడ్డునపడ్డామని వాపోయారు. అదేవిధముగా అప్పట్లో మా రైతుల నుండి సేకరించిన భూముల్లో ఎమ్.ఎస్.ఎమ్.ఇ పార్కు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం మరియు యాజమాన్యం ప్రకటనలు చేసాయని, ఈ పారిశ్రామిక వాడలో ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటుచేస్తారని గానీ, భూములు కోల్పోయిన తమకు ఏ విధముగా భరోసా కల్పించి ఆదుకుంటారో అని గాని ఇప్పటివరకు కంపెనీ ప్రకటించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అయితే తమకు ప్రస్తుతం ఉన్న భూముల ధరల ప్రకారం చెల్లింపులు జరపాలని, అప్పట్లో భూముల విలువలో కొంత మొత్తమునకు బదులు ఇచ్చిన షేర్ల ధరలను ఇప్పటి విలువ ప్రకారం మదింపు చేసి ఇప్పటి విలువకు షేర్లు జారీచేసి కంపెనీలో తమకు భాగస్వామ్యం కల్పించాలని, పారిశ్రామికవాడ ఏర్పాటు చేసినపుడు తమకు ఏ విధమైన న్యాయం చేస్తారో చెప్పాలని, నిర్వాసితులలో కొన్ని కుటుంబాలకు మిగిలిన నగదు మొత్తం చెల్లింపు చేయాలని తాము కోరుతున్నట్లు తెలిపారు. ఈ నిరాహార దీక్షా శిబిరము ను, ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, చుట్టుప్రక్కల గిరిజన పంచాయితీలకు చెందిన పలువురు సర్పంచులు, ఎం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సందర్శించి, సంఘీభావం తెలియజేసి, మీకు న్యాయం జరిగేవరకు మీ వెన్నంటే అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# వంద రోజులు పని కల్పించాలి



**బాడంగి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ పథకం వేతనదారులందరికీ 100 రోజులు పని కల్పించాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ఏపీవో మరియు ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వేతన్దారులందరికి వంద రోజులు పని కల్పించి రెండు పూటలా ఉపాధి పని కల్పిస్తూ పూర్తిస్థాయిలో పనికి తగ్గ వేతనమును వచ్చే విధంగా ముందస్తు కొలతలు ఇచ్చి తగు సూచనలుసలహాలు వేతనదారులకు ఇచ్చి పూర్తిస్థాయిలో వేతనం వచ్చేటట్లు పని చేపించే బాధ్యత ఉపాధి హామీ పథకం అధికారులు సిబ్బంది దేనని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండలంలోని 25 పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సీతారామాలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే శంబంగి



**బాడంగి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** బాడంగి మండలం గొల్లది గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాములయ్య ప్రతిష్ట మహోత్సవములు బుధవారంఅంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మరియు ప్రజలు ఆహ్వానం మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సీతారామాలయ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీశ్రీశ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్ జడ్పీటీసీ రామారావు, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదనరావు, సర్పంచ్ ప్రతినిధి బేతనపల్లి శంకర్రావు, జెసిఎస్ కన్వీనర్ శంకర్రావు, స్వామినాయుడు తదితరులు హాజరయ్యారు.

# పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలి

### : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** పట్టణం లో పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి మున్సిపల్ సిబ్బంది కి సూచించారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పర్యావరణ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, రూట్ సూపర్వైజర్లు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మల్లమ్మ పేట పరిధిలో విస్తృతస్థాయి పారిశుద్ధ్య పరిశీలన చేపట్టారు.ముందుగా మల్లంపేట పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. తదుపరి మల్లంపేట రైల్వే జంక్షన్ నుండి కల్లాల రోడ్డు వరకు వివిధ ప్రాంతాల్లో పరిశీలించి ఇంకను మెరుగైన పారిశుధ్యం అందించుటకు గాను చేపట్టవలసిన కార్యక్రమము గురించి పర్యావరణ ఇంజనీరు వారికి ఆదేశములు జారీ చేశారు. అక్కడ ఉన్న కల్వర్టులను మరియు కాలువలను పరిశీలించి షెడ్యూల్ ప్రకారం కాలువలలో సిల్ట్ తొలగిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు.

# వాలంటీర్లు ఉద్యోగులకు ఇంటర్యూ



**బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలంలో ఖాళీ గా ఉన్న వాలంటీర్లు ఉద్యోగుల కు బుధవారం ఇంటర్యూ నిర్వహించామని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ వాలంటీర్లు ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు ఐదుగురు అప్లై చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు మరియు గోపి, మురళి పాల్గొన్నారు.

### నియోజకవర్గ ఇన్చార్జి బేబీ నాయనాను
# కలిసిన రెండు జిల్లాల సమన్వయకర్త



**బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పార్లమెంటు జోన్ -1 కోఆర్డినేటర్ గా నూతనంగా నియమించిన శ్రీ పెళ్ళకూరు. శ్రీనివాస రెడ్డి బుధవారం బొబ్బిలి కోటలోకి వచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ శ్రీ బేబినాయన గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ మేరకు బేబినాయన కోటలోకి సాదరంగా ఆహ్వానించి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతూ పూలబొకే ఇచ్చి దుస్సాలువుతో సత్కరించడం జరిగింది. అనంతరం శ్రీనివాసరెడ్డి బేబినాయన తో బొబ్బిలి నియోజకవర్గం రాజకీయ పరిణామాలపై కొద్దిసేపు చర్చించడం జరిగింది.

## సూర్య విజయనగరం

# మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత



**బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగాకారుణ్య ఫౌ ండేషన్ అధ్యక్షులు, ఎపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ బొంతు శ్రీరాములు, సిహెచ్ ప్రవీణ్. కె రామ కృష్ణ, చిన్నారావు లు తెలుగుతల్లి విగ్రహానికి పూల మాల వేసిమాతృభాషను పరిరక్షిం చు కుందాం అంటూ పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం మాతృభాష పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ,ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల భాషకు అధిక ప్రాముఖ్యత నిస్తూ మాతృభాషకు తగిన ప్రాధాన్యత లేకుండా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించటం తో తెలుగు భాష వినియోగం క్రమేపీ కోల్పోతున్నదని ఏ పి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ విచారాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం, స్వచంద సేవాసంస్థలు, ఉపాధ్యాయులు భాషాభిమానులు, రచయితలు భాషా పరిరక్షణకు కృషిచేయాలని ఆయన కోరారు కార్యక్రంలో బ్లడ్ బాంక్ మేనేజర్ ఈశ్వర రావు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా
# ప్రజలకు మరింత మెరుగైన వైద్యం
### శిబిరాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి అన్నారు. బుధవారం గొల్లపల్లి సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత శిబిరాన్ని ఆమె సందర్శించారు.అక్కడ వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగులతో కమిషనర్ మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ఏ విధమైన పరీక్షలు చేయాలన్న, మందులు ఇవ్వాలన్న అంత ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు.శిబిరం వద్దకు వచ్చే ప్రజలకు వైద్య సిబ్బంది అందించే సేవలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది రోగులకు క్షుణ్ణంగా ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చి వాళ్లను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైద్యాధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పార్వతీపురం

# పీహెచ్సీలలో మారని వైద్యుల తీరు

### - వైద్యుడిగా మారిన డిఎంఓ
### - సమయపాలన పాటించని వైద్యులు



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో నడుస్తున్న పీహెచ్సీల పనితీరు రోజురోజుకీ వివాదాస్పదంగానే మారుతుందని చెప్పాలి. సమయానికి ఆయా పీహెచ్సీలకు వైద్యులకు రారన్నది బహిరంగ రహస్యం. అయితే రోగులకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి, పీహెచ్సీల వైద్యుల తీరు, ఏఎన్ఎంల క్షేత్రస్థాయి పర్యటన, ఏవిధంగా ఉంది, సమయానుగోనంగా హాజరవుతున్నారా లేదా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు డిఎమ్ఓ జగన్మోహన్రావు ఆకస్మికంగా మండలంలోని బంధ లుప్పి పిహెచ్సిను సందర్శించారు. అక్కడి పరిస్థితులు చూసి ఆయనే కొంగు తిన్నారంటే వైద్య ఆరోగ్యశాఖ పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బుధవారం ఉదయం డిఎంఓ తన సిబ్బందితో పీహెచ్ ను సందర్శించారు. ఆ సమయంలో కాంట్రాక్ట్ పద్ధతి నా పని చేస్తున్న సిబ్బంది తప్ప వైద్య అధికారి గాని ఏఎన్ఎంలు గాని స్టాఫ్ నర్స్ గానీ ఏ ఒక్కరు లేకపోవడం చూసి దిక్కు తోచని స్థితిలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటికే వైద్యం కోసం సమీప గ్రామాల నుంచి అనేకమంది రోగులు పిహెచ్సికి రావడంతో చేసేది ఏమీ లేక డిఎన్ఓ జగన్మోహన్ రావే వైద్యుడిగా మారి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యను తెలుసుకున్నారు. గతంలో ఇదేవిధంగా మండలంలోని డోకి సెల పిహెచ్సి పనితీరు కూడా సక్రమంగా లేదని ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడేమో బందు నొప్పిలో అదే పరిస్థితి పునరావృతం అవడంతో జిల్లా కేంద్రంలోని పీహెచ్సీ పనితీరు ఈ విధంగా ఉంటే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు .ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ఇటువంటి వైద్య అధికారులపై, సిబ్బందిపై శాఖ పరంగా చర్యలు తీసుకుంటే గాని పరిస్థితిని అదుపు చేయలేమని రోగులు అంటున్నారు.

### ఎన్నికలు నిర్వహణలో ఎన్నికల వ్యయం
# చాలా కీలకమని, పర్యవేక్షణ పకడ్బందీగా చేయాలి



**పార్వతిపురం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఎన్నికలు నిర్వహణ లో ఎన్నికల వ్యయం చాలా కీలకమని, పర్యవేక్షణ పకడ్బందీగా చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎటువంటి వత్తిళ్లకు లోను కాకుండా, మంచి పనితీరు ఉండేలా పనిచేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎన్నికల ముందు కనీసం మూడు సార్లు శిక్షణ ఇస్తామని, వ్యయ పర్యవేక్షణ బృందాల కోసం మరో రెండు శిక్షణా సెషన్లు మళ్లీ ప్లాన్ చేయబడతాయన్నారు. ఎన్నికల విధులలో అనుమానాలు శిక్షణ సమయం లోనే పూర్తిగా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో సహాయ వ్యయ పరిశీలకులుగా పనిచేసిన వంశధార ప్రాజెక్ట్స్ కన్ స్ట్రక్షన్ డివిజన్, డివిజనల్ అకౌంటెంట్స్ ఆఫీసర్, బి. సుందర సురేష్ మాస్టర్ ట్రైనర్ గా శిక్షణ అందించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులు మరియు వారి సహాయకులు మరియు అకౌంటింగ్ బృందాలు ఈ శిక్షణ కార్యక్రమం నకు హాజరైనారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహకార అధికారి మరియు వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి పి. శ్రీ రామ్ మూర్తి పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ సూచనల మేరకు పనులు పూర్తి

**పార్వతిపురం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల పనులు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాజకీయ పార్టీలతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సంబంధిత అంశాల పట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన పనులు, శిక్షణా కార్యక్రమాలు సజావుగా జరిగాయన్నారు. ఎన్నికల కమీషన్ కార్యాచరణ ప్రణాళిక మేరకు పూర్తి చేసి సిద్దంగా ఉన్నామని చెప్పారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఉన్న పోలింగ్ కేంద్రాలలో అదనంగా సహాయక కేంద్రం ఏర్పాటు, పోలింగ్ కేంద్రం పేరు మార్పు, లొకేషన్ మార్పు పై ప్రధాన ఎన్నికల అధికారి ప్రతిపాదనలు కోరారని ఆయన తెలిపారు. జిల్లాలో జనవరి 13వ తేదీ నుండి ఇప్పటి వరకు 717 మందిని ఓటర్లుగా చేర్చడం జరిగిందని, 129 ఓట్లను తొలగించామని, 1091 మంది వివరాలు చేర్పులు మార్పులు జరిగాయని చెప్పారు.

**ప్రతి సమాచారం అందుతుంది**

జిల్లాలో ఎన్నికలకు, ఓటరు జాబితాకు సంబంధించిన ప్రతీ సమాచారం అందుతోందని రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపారు. జిల్లా యంత్రాంగం బాగా పని చేస్తూ ఎక్కడా తప్పులు జరుగకుండా చర్యలు చేపడుతుందని ప్రశంసించారు. జిల్లాలో ఎక్కడ లోపాలు జరిగినా వివరాలు అందించాలని రాజకీయ పార్టీలను జిల్లా యంత్రాంగం కోరడం వాటిపై స్పందించడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికలు పక్కాగా జరుగుటకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.



ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి జి వెంకట నాయుడు, వై యస్ ఆర్ సీపీ ప్రతినిధి సి హెచ్ సంతోష్, సిపిఎం ప్రతినిధి పి రాజశేఖర్, బి ఎస్ పి ప్రతినిధి టి వెంకట రమణ, ఆప్ ప్రతినిధి పి రవి కుమార్, లోక్ సత్తా ప్రతినిధి కె పాపా రావు, జనసేన ప్రతినిధి పైలా శ్రీనివాస రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎ శ్రీనివాస రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు అమోఘం.. ఎమ్మెల్యే



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన వాలంటీర్ వ్యవస్థ ఎంతో గొప్పదని దీని మూలంగా ప్రజలకు వారి వారి ఇళ్ల వద్దే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే జోగారావు కొనేడారు. బుధవా రం మండలంలోని చిన్న బండపల్లి గ్రామంలో వాలంటరీ వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు అడుగడుగునా పూల వర్షం కురిపించి ముందుకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ప్రతి వాలంటీరు వారధిగా ఉన్నారని అందువల్లే సంక్షేమ పథకాల అమల్లో అవకతవకలు జరగకుండా అర్హులకు పెద్దపీట వేయగలిగామని అన్నారు. ఈ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నారున్న రోజుల్లో మరింత పటిష్టం చేస్తుందని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జడ్పిటిసి బలగ రేవతి ,ఎంపీపీ శోభారాణి స్థానిక ఎంపిటిసి సర్పంచులు పాల్గొన్నారు.

### క్రీడాకారులను
# అభినందించిన జిల్లా కలెక్టర్



**పార్వతిపురం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా ఇటీవల విశాఖ పట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన పురుషుల జట్టు క్రీడాకారులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం తన ఛాంబర్ లో అభినందించారు. అనంతరం విజేతలకు కప్ తోపాటు 3 లక్షల నగదు బహుమతి చెక్ ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు మరింత ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ డి టి.గాంధీ, శిక్షకులు, తిరుపతి రావు, వైకుంఠ రావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నేత్ర సంరక్షణకు శ్రద్ధ తీసుకోండి

- కంటి వైద్యనిపుణులు డా. క్టర్ హిమబిందు



ఆరిలోవ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :విద్యార్థులు డిజిటల్ విధానంలో స్క్రీన్ చూస్తూ అభ్యసించటం వలన, ఎక్కువ సమయం పుస్తకాలు ఒత్తిడితో చదవటం వలన కంటికి ఎంతో అలసట ఇబ్బంది కలుగుతుందని ఎల్ విప్రసాద్ కంటి వైద్యనిపుణులు డా క్టర్ హిమబిందు అన్నారు. దీని ఫలితంగా కళ్ళు పొడి బారటం, తల నొప్పి రావటం, దృష్టిలో అస్పష్టత పార్శ్వ నొప్పి (మైగ్రేన్) లక్షణాలు విద్యార్థులను తల్లితండ్రులను ఆందోళనకు గురి చేస్తాయన్నారు. ఇంకా దృష్టి లోపమున్న పిల్లలు అయితే వారు చదువు కోసం మరింత సమయం శ్రమపడాల్సి వస్తుందని, అందువలన విద్యార్థులు, తల్లి తండ్రులు, టీచర్లు మరియు వైద్యులు అందరు కలసికట్టుగా విద్యార్థుల నేత్ర సంరక్షణకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉంది డాక్టర్ హిమబిందు అన్నారు. విద్యార్థులు నేత్ర వైద్యునిచే కంటి పరీక్ష చేయించుకోవటం మంచిదనీ, దీనివలన గ్లాసెస్ ప్రిస్క్రిప్షన్లో ఏవైనా మార్పులను చేయటం సహాయపడుతుందన్నారు. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో వాటిని చూడటం వలన కంటి కండరాలకు సడలింపు మరియు దృష్టిని దగ్గర నుంచి చాలా దూరం వరకు మార్చటంలో సహకరిస్తుందని కంటి సంరక్షణ విషయంలో పలు సూచనలు చేశారు. విద్యార్థులు తమ డిజిటల్ ఉపకరణాల వినియోగాన్ని పరిమితం చేయాలని, ఎయిర్ కండిషనర్లు, కూలర్లు లేదా ఫ్యాన్ల ముందు నేరుగా కూర్చోవడం వల్ల కళ్లు పొడిబారతాయిని, గాలి వెలుతురూ ఉండే గదులను విద్యార్థులు ఉపయోగించాలన్నారు.

## ఘనంగా విజయ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవములు

- ఎంపీ ఎంవీవి సత్యనారాయణ, కార్పొరేటర్ స్వాతి దాస్



ఆరిలోవ, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 9వ వార్డు హనుమంతవాక దరి , విజయ దుర్గా కాలనీలో వెలసియున్న విజయ దుర్గా దేవి 22 వ వార్షిక మహోత్సవములు ఆలయ ప్రధానార్చకులు మావుదూరు సంపత్ కుమార్ శర్మ నేతృత్యంలో మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవములు 22 వరకు జరుగుతాయని ఆలయ అధ్యక్షులు ఎస్ ఎస్ ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి వి. నాగభూషణరావు తెలిపారు. ఈ సందర్భంగా వేకువ జాము నుంచి నాదస్వర వాయిద్యాలతో వేదమంత్రాల మధ్య పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం నుంచి మహిళ భక్తులు 108 కళసములతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. నంబూరి మల్లికార్జునరావు దంపతులు, ఎస్ ఎస్ ఎన్ రాజు దంపతులచే కళస స్థాపన చేశారు. బుధవారం అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు స్త్రీలు చే నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త , ఎంపీ ఎంవీవి సత్యనారాయణ , 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్నం స్వాతి దాస్ పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### సేవ స్ఫూర్తి ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఆరిలోవ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : సేవాస్ఫూర్తి అసోసియేషన్, థాన్ ఫౌండేషన్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రవీంద్రనగర్ జంక్షన్ లోని సేవాస్ఫూర్తి భవన్ లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. 135 మంది ఆరోగ్య సేవలు పొందారు. మహిళలకు గర్భశాయ పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు చేశారు. థాన్ ఫౌండేషన్, హెల్త్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ఫెడర్నేషన్ కోఆర్డినేటర్ కావ్య , హెల్త్ అసోసియేట్స్ బేబీ, రీజియన్ కోఆర్డినేటర్ రాంకుమార్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సుభద్ర, డాక్టర్ భవాని సేవలందించారు. మార్కెటింగ్ మేనేజర్ దినేష్ సేవాస్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు , సభ్యులు ఎంపీ పాత్రుడు, ఆనంద్, కె . తాతారావు, ఈ.వి లక్ష్మనరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం



ఆరిలోవ, ఫిబ్రవరి 21( మేజర్ న్యూస్ ) అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని జీవీఎంసీ 10వ వార్డు, ఆదర్శనగర్ లో గల శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ నందు ఆరు జాతీయ రికార్డులే లక్ష్యంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల లో స్థానం కోసం పాఠశాలలోని విద్యార్థులచే శతాదిక భగవద్గీత, శ్లోక ధారణ, శతాదిక హిందీ కవితల ధారణ, ఎల్ కేజీ, యూకేజీ, ఆంగ్ల అభినయ గీత ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రత్యేక పరిశీలకులుగా డాక్టర్. వినకోట వెంకట బుచ్చిరాజు హాజరై కార్యక్రమాల రికార్డులను పరిశీలించి ఆరు రికార్డులు జాతీయ స్థాయి రికార్డులుగా అర్హత సాధించాయని ధ్రువీకరించి విద్యార్థులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ డైరెక్టర్ ముని మోహన్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ఆలోచన శక్తిని భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచనలు చేసి రికార్డులను సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు. మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ రవీంద్రబాబు, పి అనురాధ మాట్లాడుతూ విశాఖపట్నంకి గర్వకారణంగా శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో ఆరు జాతీయ రికార్డులు సాధించడం గర్వకారణమని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ రికార్డు విజేత డాక్టర్. నారాయణ శివశంకర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జరజాపు రంగారావు , స్కూలు డైరెక్టర్లు విజయ్ భాస్కర్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్ శ్రీ శారదా పీఠం సందర్శన అనంతరం తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. పెందుర్తి మండలం చినముషిడివాడలోని శ్రీ శారదా పీఠంలో జరిగిన రాజశ్యామల యాగంలో పాల్గొన్న ఆయన కార్యక్రమం అనంతరం రోడ్డు మార్గాన బుధవారం మధ్యాహ్నం 3.15 గం.లకు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 03.25 గం.లకు





ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలు దేరి వెళ్లారు.ముఖ్యమంత్రితో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి వెళ్లారు.ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యులు బి.వి. సత్యవతి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున,అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎస్.రవి పట్టన్ శెట్టి, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవి శంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ డా.కె. ఫక్కీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సీఎం. సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీలు సిహెచ్. మణికంఠ, ఎం.సత్తిబాబు, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు ఉన్నారు.



## వాణిజ్య సముదాయ షాపులు ప్రారంభం న్యూ మోడరన్ హాకర్ జోన్ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గం



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్రాజీవ్ గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత. శ్రీ శోభకృత నామ సంవత్సర మాఘ మాసం ద్వాదశి పుణ్య గడియలలో వాణిజ్య సముదాయంలోని షాప్ నెంబర్ 4,11,28 షాపులను

### చిరు వ్యాపారులకు, ముద్ర రుణములు, స్వనిధి భరోసా, రూపాకుల రవికుమార్

పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ఘనముగా ప్రారంభించిన్న రూపాకుల రవికుమార్ .ఈ సందర్భంగా రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ ముద్రా రుణముల ద్వారా స్వనిధి పథకం ద్వారా చిరు వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వము ప్రధాన మోడీ అండదండలుగా ఉన్నారని వ్యాపార భద్రత కుటుంబ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి హామీలేని ఈ రుణాలను అందజేస్తున్నారని లబ్ధిదారులందరూ రుణములు చెల్లించి మరల పొందవచ్చునని స్వల్ప వడ్డీతో ఇస్తున్న ఈ రుణమును దేశంలోని సుమారు 10 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఆహార తోపుడుబండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాకమర్రి బాలాజీ,ఓ సూర్యనారాయణ కే. శివపార్వతి మరియు సంక్షేమ జి.మనీశ్వరరావు,దాకమర్రి సింహాచలం, కనకదుర్గ, సబ్బిశెట్టి శ్రీనివాసరావు, కరుణాకర్, దుర్గారెడ్డి ఎస్ శ్రీనివాసరావు వి.బాలకృష్ణమూర్తి మరియు అధిక సంఖ్యలో చిరు వ్యాపారస్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .

## వైసీపీలో "బేరా అశోక్"

### కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్ : జనసేన యువ నాయకులు బేరా అశోక్ బుధవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నాడు. ఈ మేరకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆయనకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గతంలో వైసిపి లోనే సీనియర్ యువ నాయకుడిగా పనిచేశానని, ఇటీవల జనసేనలో చేరినప్పటికీ, అక్కడ నిలకడ లేని అంశాలు నచ్చక తిరిగి జగన్మోహన్ రెడ్డి పార్టీలో చేరనన్నారు. దక్షిణంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవలు, కష్టపడి పని చేసే వాళ్లకి ఇచ్చే గుర్తింపు తో ఆయన సమక్షంలో వైసిపి లో చేరానన్నారు.దక్షిణంలో వైసీపీ జెండా ఎగరవేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను మళ్లీ గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## అనారోగ్య బాధితుడికి రూ.1 లక్ష ఆర్థిక సాయం

### శారదాపీఠం వద్ద ముఖ్యమంత్రిని కలిసిన బాధిత కుటుంబీకులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూరో సంబంధిత అనారోగ్య బాధితుడు సాలాపు లీలాధర్ నాయుడు(10)కు జిల్లా యంత్రాంగం రూ.1 లక్ష ఆర్థిక సాయం సమకూర్చింది. సంబంధిత చెక్కును పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు, జీవీఎంసీ ఏడీసీ సన్యాసిరావులు బాధిత కుటుంబానికి అందజేశారు. చినముషిడివాడలోని శ్రీ శారదా పీఠంలో పూజల నిమిత్తం బుధవారం నగరానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిని పెందుర్తి మండలం జెర్రిపోతుల పాలెం గ్రామానికి చెందిన న్యూరో సంబంధిత అనారోగ్య బాధితుడు సాలాపు లీలాధర్ నాయుడు(10) తన తల్లిదండ్రులు నూకరాజు, సత్యకళతో పాటు వచ్చి కలిశారు. పుట్టకతోనే బ్రెయిన్లో ఒక కాయ వచ్చిందని.. వయసుతో పాటు అది పెరిగి బాబు కంటి చూపు మందగించిందని, ఇతర సమస్యలు తలెత్తుతున్నాయని తల్లిదండ్రులు వివరించారు. ఇది వరకు చాలా ఆసుపత్రుల్లో చూపించామని, ప్రస్తుతం బెంగళూరు నిమ్ హాన్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చూపిస్తున్నామని



ముఖ్యమంత్రికి లాలాధర్ నాయుడు తల్లిదండ్రులు చెప్పారు. వారి సమస్యను సానుకూలంగా విన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.1 లక్ష ఆర్థిక మంజూరు సాయం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున చెక్కును సిద్ధం చేయగా స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజు, ఇతర అధికారుల చేతుల మీదుగా అందజేశారు.

## వార్డుల అభివృద్ధికే ప్రాధాన్యత

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం ఫిబ్రవరి 21 : విశాఖ నగరాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె గాజువాక 75వ వార్డు పరిధిలోని పెదగంట్యాడ, సీతానగరం, నెల్లిముక్కు దోమేటి వీధి, నీలాపు వీధి తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.4.82 కోట్ల వ్యయంతో బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ, జిమ్, పిల్లల ఆట వస్తువులు, కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ, సిసి రోడ్లు, ఎస్.డబ్ల్యూ కాలువలు నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మీబాయి, జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడు తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర్ మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. 75వ వార్డులో 327.50 లక్షల రూపాయలతో పెదగంట్యాడ బరియల్ గ్రౌండ్ లో బర్నింగ్ ప్లాట్ ఫామ్, మౌలిక సదుపాయాలు, విద్యుత్తు, ఎస్.డబ్ల్యూ కాలువలు, కార్యాలయపు గది మొదలైనవి నిర్మాణానికి, 39.30 లక్షల రూపాయలతో సీతానగరం, దొమేటి వీధి, నీలాపు వీధిలలోని పార్కులో జిమ్ సామాగ్రి, పిల్లల ఆటవస్తుల ఏర్పాటుకు, 20 లక్షల రూపాయలతో నెల్లిముక్కు రామాలయం వద్ద మల్టీలెవిల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, 35 లక్షల రూపాయలతో సీతానగర్ రామాలయం గుడి వద్ద కళ్యాణమండపం నిర్మాణానికి 40 లక్షల రూపాయలతో పెంటమాంబ గుడి వద్ద రక్షణ గోడ నిర్మాణానికి, 19.99 లక్షల వ్యయంతో పెదగంట్యాడ లో సీసీ రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేశామని తెలిపారు.అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గాజువాక ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని, కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో గాజువాక అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారుఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, గాజువాక నియోజక వర్గ సమన్వయ కర్త ఉరుకూటి చందు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ దరఖాస్తు సమర్పించిన డా. విజయ్ చంద్ర



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్ :రానున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని కోరుతూ దరఖాస్తు సమర్పించానని కాంగ్రెస్ పార్టీ రీసెర్చ్ వింగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. విజయ్ చంద్ర తెలియజేశారు. పార్టీలోని శ్రేయోభిలాషులు, విశాఖ జిల్లాలోనీ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలువురు గాంధేయవాదులు కోరిక మేరకు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ లో పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ తన దరఖాస్తును సమర్పించానని.. పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. దేశంలో రాహూల్ గాంధీ, రాష్ట్రంలో వైఎస్ షర్మిళ యువతకు భాగస్వామ్యం ఇస్తూ వారిని నాయకత్వంలో అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. షర్మిళ నాయకత్వంలో ప్రేమ రాజ్య స్థాపనకు కృషి చేస్తామని ఆయన అన్నారు. భారత్ జోడో యాత్రా ద్వారా భారత జాతిని కుల మతాల భావనకు అతీతంగా ఐక్యం చేయటానికి రాహుల్ గాంధీ ఎంతో కృషి చేస్తున్నారనీ, ఆయన అడుగు జాడల్లో సమాజంలో సోదర భావం పెంపొందించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. వైఎస్ షర్మిళ నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకు రావడానికి, ద్వేషాన్ని హింసను పారద్రోలడానికి పోరాడతామని ఆయన తెలిపారు. తమ సర్వోదయ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థుల్లో గాంధేయవాద సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నామని ఆయన తెలిపారు. నేర ప్రవృత్తి కలవారు అహింసా మార్గంలోకి రావడానికి కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ద్వేషం హింసలు స్థానంలో ప్రేమను శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీ ఆదేశం మేరకు ఎవరికి పోటీచేసే అవకాశం వచ్చినా ఆ నాయకుల విజయం కోసం తన శక్తి వంచన లేకుండా పని చేస్తానని డా. విజయ్ చంద్ర ఈ సందర్భంగా తెలిపారు

## నూతన సామాజిక భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేసిన - కె.కె రాజు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వార్డు 80ఫీట్ రోడ్డు బ్రహ్మం గారి ఆలయం వద్ద ౹41లక్షల రూపాయల వ్యయంతోలి "రెండు అంతస్తులు నూతన సామాజిక భవనం" నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమం ఫ్లోర్ లీడర్,పార్టీ మండల అద్యక్షులు బాణాల శ్రీనివాసరావు ,43వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, మండల కన్వీనర్ బులుసు జగదీశ్, రవనమ్మ,43,44వార్డు నాయకులు బాణాల తరుణ్,బైర వెంకట్,చలం,సీతారాం,కాయల రామారావు ,గోపి,దుర్గ,హైమ, నాగమణి,సతీష్, తులసిరాం,గ్రామపెద్దలు,సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళు



విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వార్డు న్యూ కోలని బజార్ లైన్,శివాలయం వెనకాల వీధి, రామాలయం వెనుకాల ప్రాంతంలో ౹98లక్షల 77వేలు

### 42వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన - కె.కె రాజు

రూపాయల వ్యయంతోలి డ్రైన్లు,సీసీ రోడ్లు మరియు డ్రైన్లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 42వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి%ఆ%శ్రీనివాసరావు గారు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బులుసు జగదీశ్, రవనమ్మ,కో-ఆప్షన్ సభ్యుల షరీఫ్,డైరెక్టర్లు ప్రసాద్,నాగమణి 42వార్డునాయకులురమూర్తిగణేష్,మాధవ,సురేంద్రలాల్,స్వర్ణ,గౌరీ,లక్ష్మీ,బ్రహ్మజీ,లోకేష్,శ్రీనివాసరెడ్డి,క్రిష్ణవేణి,నూకరాజు,సాజ్హాన్,శ్రీనివాస్,పద్మరాజు, పద్మా, సాయి,లోకేష్, భాను,వెంకటరావు,భగవతిరావు, రిజ్వాన్ ఖాన్,నాగరాజు,తులసి, ఆళ్ళ గోపి, గ్రామ పెద్దలు,సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ డే ని మతోన్మాద శక్తులు అధికారం



విశాఖపట్నం : మతోన్మాద శక్తులు అధికారం చేపడితే ఎదురయ్యే ప్రమాదం గత పదేళ్లుగా కనిపిస్తోందని ప్రముఖ రచయిత్రి కె ఎన్ మల్లీశ్వరి అన్నారు.రెడ్ బుక్ డే ని పురస్కరించుకొని మార్క్సిస్టు అధ్యయన వేదిక బుధవారంవిశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో "ఫాసిజం మూలాలు" పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్రను వక్రీకరించి పాఠ్యాంశాలుగా ప్రవేశపెడుతున్నారని అన్నారు. మతోన్మాదాన్ని పెంచి హిందువులను ఓటు బ్యాంకు గా మలుచుకోవడంలో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్తులు విజయవంతం అయ్యాయని అన్నారు. సావర్కర్ ని గొప్పవాణ్ణి చేశారని చెప్పారు. మనదేశంలో మత ఘర్షణలు హిందువులు, ముస్లింల మధ్య జరుగుతాయన్న అభిప్రాయం ప్రజల్లో కలిగించారని చెప్పారు. మహిళలను తొలుత ఆర్ఎస్ఎస్ లో చేర్చుకునేవారు కాదని తెలిపారు. ఏ మతంలో అయినా మతోన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. పి.పి.ఎస్.వి సమన్వయకర్త పి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫాసిజాన్ని ఓడించడంలో కార్మిక వర్గం పాత్ర అన్న అంశంపై ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, మతతత్త్వం - పర్యవసానాలు అన్న అంశంపైడాక్టర్ సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి ప్రసంగించారు.